ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★ ★ Regd: A-309

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

Public Relation, Hyd. A. P.
110337

మీసం ఖరీదు రు. 10000

బొంబాయి మే 16

'అలెగ్జాండర్ ది గ్రేట్' పాత్ర నటించడానికై మీసం తీసివేయాలని ఒక సినిమా సంస్థవారు కోరగా అందుకు 10000 రూపాయలు అధికంగా ఇచ్చుకోవాలని బొంబాయి సినీనటుడు అజిత్ కోరాడు (నఫెన్)

శతవృద్ధుడైన క్రికెట్ 'అంపైర్'

లండన్, మే 16

నమ్ముతారో నమ్మరో మరి, క్రికెట్ అంపైర్ లందరిలోకి 'అగ్రజుని' వయస్సు 100 సంవత్సరాలు. అతనిపేరు జోఫిలిస్టన్. లండన్ నివాసి.

సంపుటి: 2 సంచిక: 211 ★ సికిందరాబాద్, 17-5-1962 గురువారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

రాష్ట్రంలో 40 లఘుపరిశ్రమల స్థాపనకు అవకాశాలు

కోయనా ప్రాజెక్టు ప్రారంభోత్సవం

కోయనానగర్, మే 16

బొంబాయికి ఆగ్నేయంగా 160 మైళ్ళ దూరాన సహ్యాద్రి కొండలలో నిర్మించబడుతున్న కోయనా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు తొలిదశలో 60 వేల కిలో వాట్టుల జెనరేటర్ నెలకొల్పుటంతో మహారాష్ట్రములో ఒక మూతన శకం ప్రారంభమయింది వేదోక్తంగా మంత్రాల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి వై. బి. చవాన్ పాట్లపవర్ హౌస్ నుండి విద్యుచ్ఛక్తిని విడుదల చేసే ఈ జనరేటర్ ను ప్రారంభించారు

పంజాబ్ గవర్నర్ శ్రీ యస్. విగాడ్గిల్ మధ్యప్రదేశ్ గవర్నర్ హెచ్. వినాయక్కర్ తో సహా అనేక మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ప్రధాన మంత్రి నెహ్రూ, మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి సుబ్బరాయన్, కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులు ఈ ఉత్సవానికి సందేశాలు పంపారు (పి టి ఐ)

ఆర్థిక, సాంకేతిక సహాయం ఇవ్వటానికి చెకోస్లావేకియా సంస్థ సంసిద్ధత

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్యతో నిపుణుల బృందం చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 16

చెకోస్లావేకియాకుచెందిన టెక్నో ఎక్స్‌పోర్ట్ సంస్థ నిపుణుల బృందం ఒకటి నేడు శ్రీ ప్రవద నాయకత్వంలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎమ్ ఎస్. లక్ష్మీనరసయ్యను కలసి రాష్ట్రంలో అనేక చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల స్థాపనావకాశాలగురించి చర్చలు జరిపారు.

చెకోస్లావేకియా ఆర్థిక సాంకేతిక సహాయంతో 40 పరిశ్రమలను తక్షణమే స్థాపించ వచ్చునని వారు చెప్పారు వారు చెప్పిన ఆ పరిశ్రమల జాబితాలో దుక్కి ఇనుము కర్మాగారం పింగాణీ పరిశ్రమ హైటెన్షన్, లోటెన్షన్ ఇన్సులేటర్లు సైకిల్ టైర్లు, ట్యూబులు, ఫర్నీచర్, కాన్వాస్ రబ్బర్ పాదరక్షలు, లివర్ పద్ధతి స్విచ్‌లు ఫ్లగ్‌లు రోలర్ బైనుటు, మోటారుశాఖ వాల్వులు, మొదలగునవి ఉన్నాయి

ఈ పరిశ్రమలకు టెక్నోఎక్స్‌పోర్ట్ యంత్రాలను సరఫరా చేయడమేగాక, సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా సమకూరుస్తుంది ఈ కార్యక్రమానికి అయ్యే ఖర్చును యూపాయినాణెములలో చెల్లించవచ్చు విదేశమారకం ఖర్చు కాదు

ఈ బృందం మే 14 వ తేదీనాడు నగరానికి వచ్చినది మే 19 దాకా ఇక్కడ ఉండి లఘు పరిశ్రమలలో ఆసక్తి కల పారిశ్రామికులతో, ఆంధ్రా వాణిజ్య పరిశ్రమల మండలి ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. పరిశ్రమల శాఖ అధికారులతో వారు ఇదివరకే చర్చలు జరిపారు.

వారు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలను కూడా సందర్శిస్తారు.

అరెస్టయిన నాగాలలో ముగ్గురుఅగ్రనాయకులు

షిల్లాంగ్, మే 16

గత సోమవారంనాడు, బర్మా, మణిపూర్ సరిహద్దువద్దఉఖ్రుల్ ప్రాంతంలో భారతరక్షణ దళాలచే అరెస్టుచేయబడిన అయిదుగురుగా నాగావిద్రోహులలోను ముగ్గురు అగ్రనాగా నాయకులని తెలుస్తున్నది. వీరిలో ఒక నాగా తను "గవర్నర్" నని చెబుతున్నాడు

ఇరియన్‌కు డచ్ నౌకా సైనికుల రాక

హేగ్, మే 16

నైరుతీ భూభాగంలో వున్న ఇండోనీషియన్ ప్యారచూట్ దళాన్ని త్రిప్పికొట్టటానికి గాను డచ్ నౌకా సైనికులు పశ్చిమ న్యూగినీలో దిగినట్లు ఈరోజు ఒక అధికారప్రకటనలో తెలుపబడింది.

డచ్ నౌకా సైనికులు గెరిల్లా పోరాటంలో తర్ఫీదు పొందినవారని డచ్ వార్తా సంస్థ ఒక వార్తలో తెలుపుతోంది. (రాయిటర్)

థాయ్‌లెండ్‌కు అమెరికా యుద్ధ విమానాల రాక

హాంగ్ కాంగ్, మే 16

అమెరికాకు చెందిన 12 జెట్ ఫైటర్ విమానాలు ఇక్కడికి ఉత్తరంగా 100 మైళ్ళ దూరాన ఉన్న థాయ్ విమానాశ్రయానికి చేరుకొన్నాయని. మరి 8 విమానాలు రేపు వస్తాయని 1800 మంది నౌకాదళ సైనికులు మార్గమధ్యంలో ఉన్నారని నేడిక్కడా ప్రకటన వెలువడినది.

లావోస్ నుంచి కమ్యూనిస్టు సేవలు వచ్చి దురాక్రమణ జరపకుండా అరికట్టేందే నిమిత్తం అమెరికా తలపెట్టిన సహాయ కార్యక్రమంలో రేపు వచ్చినది ఆగ్రగామి దళం.

థాయ్‌లాండ్‌కు చేరుకొన్న మీదట నౌకాదళ సైనికులను లావోస్ సరిహద్దు సమీపంలోని కమ్య స్థానాలకు తరలించే నిమిత్తం నాలు హెలికాప్టర్లు, ఎనిమిదు విమానాలు ఫిలిప్పైనుల నుంచి నేడిక్కడికి వచ్చినవని అమెరికా అధికార ప్రతినిధి ప్రకటించారు.

అమెరికా సప్తమ నౌకాదళానికి చెందిన మూడు నౌకలు, యెలిశాట్టర్లను తరలించే మరో వాహక నౌక సయాం సింధు శాఖలో వయనిస్తున్నవి. బాంకాక్‌కు ఆ నౌకలు 24 నుంచి 28 గంటల కాలం వయనిస్తే చేరుకోగల దూరంలో ఉన్నవి.

అమెరికా పదాతి బలాలకు చెందిన 1000 మంది సైనికులను మీకాంగ్ నదీ తరాలకి తరలించినట్టుగా వాషింగ్టన్ నుంచి వచ్చిన వార్తలను అధికార ప్రతినిధి ఖండించారు. సమితి జోక్యానికి ముందే అమెరికాతో పాటు ఆస్ట్రేలియా కూడా సైనిక సహాయాన్ని పంపగలవని, కాని పరిస్థితి అంత విషమస్థాయికిదిగజారలేదని థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి ప్రకటించారు.

థాయ్‌లాండ్ రక్షణలో తోడ్పడ వలసిందిగా కోరుతూ బ్రిటన్‌కు సూచనేదీ తనకు తెలిసినంతవరకు అందలేదని సింగపూర్ లోని బ్రిటన్ సైనిక ప్రతినిధి నేడు ప్రకటించారు.

ప్రమాదకర పరిస్థితి ఏర్పడకుండా నివారించే నిమిత్తం అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ గైకొన్న చర్యలను తమ దేశం పూర్తిగా బలపరుస్తున్నట్టు న్యూజిలాండ్ ప్రధాని ప్రకటించారు.

చిత్తూరు ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి

శ్రీ టి. యన్. విశ్వనాథరెడ్డిని నిర్ణయించినట్టు పి. సి. సి. అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, మే 16

చిత్తూరుపార్లమెంటరీ నియోజకవర్గంనుంచి, ఉప ఎన్నికలో పోటీచేయడానికి శ్రీ టి. యన్. విశ్వనాథరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించినట్టు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ టి. బ్రహ్మయ్య నేటిరాత్రి వెల్లడించారు. బీహార్ గవర్నర్‌గా నియమితులైన శ్రీ అనంతశయనం అయ్యంగార్ చిత్తూరుపార్లమెంటరీ నియోజకవర్గ సభ్యత్వానికి రాజీనామాఇచ్చిన ఫలితంగా ఈ ఉపఎన్నిక జరపవలసిన అవసరం ఏర్పడింది.

రాయపూర్‌లో రెండువర్గాల మధ్య ఘర్షణ

ఒకరి మృతి, మరొకరికి గాయాలు

రాయపూర్, మే 16

నిన్నటిదినం, ఇక్కడ, ఒక రెస్టారెంట్ లో రెండు వర్గాలకుమధ్య జరిగిన ఘర్షణఫలితంగా నగరంలో శాంతిభద్రతలకు భంగంకలగకుండా ఉండేనిమిత్తం జిల్లాఅధికారులు ముందు జాగ్రత్తకు చర్యలుగైకొన్నారు. నిన్నటిదినంఅక్కడ జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి, కత్తిపోటుగాయాలవల్ల మరణించాడు మరొక వర్గానికిచెందిన మరొకవ్యక్తికి గాయాలుతగిలాయి.

ఈ ఘర్షణకు మతకలహాలకు ఎట్టి సంబంధంలేదని ప్రభుత్వం అందచేసిన ఒక పత్రికాప్రకటన పేర్కొంటోంది. (పి. టి. ఐ)

నేపాల్ విప్లవకారుల రేడియో కేంద్రాలు

జాడకనుక్కోవడంలో భారతప్రభుత్వం సహాయం

న్యూఢిల్లీ, మే 16

విప్లవకారులు రేడియో కేంద్రాన్ని కనుగొనటానికి నేపాల్‌కు భారత ప్రభుత్వం తగు సహాయం చేస్తానని వాగ్దానం చేసినట్లు విదేశాంగ వ్యవహారాల శాఖ స్టేట్‌మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడులోక్‌సభలో తెలియజేశారు.

ఈ విషయంలో నేపాల్ ప్రభుత్వం భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించినట్లు శ్రీమతి మెయిమూనా సుల్తానుకు ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి పై విషయాన్ని తెలియజేశారు.

సేపాల్-టిబెట్ సరిహద్దు గుర్తింపు

ఖాట్మండూ, మే 16

నేపాల్, టిబెట్ సరిహద్దు గుర్తుగా వచ్చేనెలలో చైనా-నేపాల్ సంయుక్త బృందం నూరు స్తంభాల్ని నాటాలని ఆ రెండుదేశాల సరిహద్దుసంఘం నిర్ణయించింది. (పి.టి.ఐ)

కోయనా ప్రాజెక్టు ప్రారంభోత్సవం

కోయనానగర్, మే 16

బొంబాయికి ఆగ్నేయంగా 160 మైళ్ళ దూరాన సహ్యాద్రి కొండలలో నిర్మించబడుతున్న కోయనా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు తొలిదశలో 60 వేల కిలో వాట్టుల జెనరేటర్ నెలకొల్పుటంతో మహారాష్ట్రములో ఒక మూతన శకం ప్రారంభమయింది వేదోక్తంగా మంత్రాల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి వై. బి. చవాన్ పాట్లపవర్ హౌస్ నుండి విద్యుచ్ఛక్తిని విడుదల చేసే ఈ జనరేటర్ ను ప్రారంభించారు

పంజాబ్ గవర్నర్ శ్రీ యస్. విగాడ్గిల్ మధ్యప్రదేశ్ గవర్నర్ హెచ్. వినాయక్కర్ తో సహా అనేక మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో ప్రధాన మంత్రి నెహ్రూ, మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి సుబ్బరాయన్, కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రభృతులు ఈ ఉత్సవానికి సందేశాలు పంపారు (పి టి ఐ)

ఎడ్రాస్ సమీపాన బంగాళా ఖాతంలో వాయుగుండం

పశ్చిమదిశలో పయనం

మద్రాస్, మే 16

మద్రాస్ నగరానికి దక్షిణ దిశలో సుమారు 80 మైళ్ళ దూరాన బంగాళాఖాతంలో గత సాయంత్రం వాయుగుండం ఏర్పడి పశ్చిమదిశగా పయనిస్తున్నట్టు మేటలాజికల్ డిపార్టుమెంటు వారు చేసిన ప్రత్యేక ప్రకటనవల్ల తెలుస్తున్నది. నేటి ఉదయం కోస్తా ప్రాంతంలోని కడలూరుదాటి అరేబియా సముద్రంవైపు వీస్తున్నది

మద్రాస్ రాష్ట్రాలలోను మైసూరులోని కొంత ప్రాంతంలోనూ కేరళ ప్రాంతంలోనూ భారీ వర్షాలు పడవచ్చు

విజయవాడలో ఉష్ణోగ్రత తగ్గుదల

విజయవాడ, మే 16

విజయవాడ పట్టణంలో గత వాలుగు రోజులుగా వాతావరణం చల్లబడింది. ఆకాశం మేఘావృతమై, వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి.

గత శుక్రవారంనాడు పట్టణంలో వానజల్లులు పడినప్పటినుంచీ వాతావరణంలో మార్పువచ్చింది, చుట్టూ కొండలతోఉన్న విజయవాడలో మొన్నటి జల్లులతో తీవ్రమైన ఎండల బాధ కొంత తగ్గింది. రోజు వారి ఉష్ణోగ్రతలో మూడు వాలుగు డిగ్రీలు తగ్గినప్పటికీ, మధ్యాహ్నంలో ఉక్కపోత మామూలుగానే ఉంది. (స్వ.వి)

కృష్ణానదిపై కొత్త వంతెనకు ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

విజయవాడ, మే 16

విజయవాడవద్ద కృష్ణానదిపై కొత్తగా నిర్మించే వంతెనకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి యీ నెల 30వ తేదీ సాయంత్రం శంకుస్థాపన జరుపుతారు. (స్వ. వి.)

ఐదుగురు ప్రెంచి మంత్రుల రాజీనామా

డిగోల్ యూరప్ విధానాలకు నిరసనగా

పారిస్, మే 16

అధ్యక్షుడుడిగోల్ యూరప్ విధానాలపట్ల నిరసనగా మంత్రి వర్గంలో కేథలిక్ పార్టీకి చెందిన ఐదుగురు మంత్రులు ఒక్కుమ్మడిగా రాజీనామా చేయటంతో ఫ్రాన్స్ దేశాన్ని నేడు తీవ్ర రాజకీయ సంక్షోభం ఆవరించినది.

నేడు రాజీనామాచేసిన మంత్రులలో కాథలిక్ పార్టీముఖ్యనాయకుడు మాజీ ప్రధాని అయిన పియరీ ప్లిమ్‌లిన్, మారిస్ స్కూమన్ కూడా ఉన్నారు.

అధ్యక్షుడు నిన్న విలేఖరులగోష్ఠిలో యూరప్ సమస్యలపై ప్రకటించిన అభిప్రాయాలకు తమ స్వీయాభిప్రాయాలకు నడుమ తీవ్రమైన విభేదాలున్నట్టు స్పష్టపడినదని రాజీనామా చేసిన ఐదుగురు మంత్రులు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇకమీదట జరుగవలసిఉన్న దేమీటనేది ఇంతవరకు తెలియలేదు. కాని తమకై తాముగా రాజీనామా చేస్తే తప్ప ప్రస్తుతమంత్రివర్గమే అధికారంలో ఉంటుంది. లేదా జాతీయ అసెంబ్లీలో అధిక సంఖ్యాకులు (పూర్తి మెజారిటీ) అధికంనన తీర్మానాన్ని ఆమోదించుట జరగనిదే ప్రస్తుత మంత్రివర్గానికిఅధికార భ్రష్టత గలుగదు.

ఫ్రాన్స్ జాతీయ అసెంబ్లీ (పార్లమెంటు) సమావేశం ప్రస్తుతం జరుగుతూనే ఉన్నవి.

జాతీయ సార్వభౌమ్య ప్రతిపత్తులకు అతీతమైన సమైక్య యూరప్ స్థాపనా ప్రతిపాదనపై పార్లమెంటులో ప్రభుత్వ వ్యతిరేకులేఅధికంగా ఉన్నట్టు తెలిసినది. గత నెల 27వ తేదీన జార్జిస్ పాంపిడూ మంత్రి వర్గానికి అనుకూలంగా పార్లమెంటులో సగానికి తక్కువగా(మొత్తం 259, అనుకూలం 128) మాత్రమే ఓట్లు లభించాయి.

కాని పార్లమెంటులో ప్రస్తుత మంత్రి వర్గాన్ని అధికంనించే తీర్మానం వచ్చే వక్షంలో మితవాదులలోని తీవ్రవాద వర్గం, వామపక్షాలకు చెందిన ప్రతిపక్ష సభ్యులంతా ఏకం కావటానికి సంసిద్ధంగా ఉన్నారా అనే దే ఇప్పుడు సంశయాస్పద విషయం.

ఆల్జీరియా పరిస్థితి ఇంత క్లిష్టస్థాయిలో ఉన్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వాన్ని క్రూలద్రోసి తిరిగి సాధారణ ఎన్నికలు జరగటానికి పార్లమెంటు సభ్యులలో అధిక సంఖ్యాకులు సుముఖులు కాకపోవచ్చు. ప్రస్తుతం రాజకీయ సంక్షోభాన్ని కల్పించటంవల్ల ఆల్జీరియా యుద్ధ విరమణ ఒప్పందాలు అమలు జరగటంలో అంతరాయం కలుగవచ్చు.

నేటి రాత్రి బయలుదేరి వాలుగు రోజుల పర్యటనకై వెళ్ళనున్న అధ్యక్షుడు డిగాల్ తానే సంకల్పాన్ని మార్చుకొనే అవకాశం అంతగాలేదు

జార్జెస్ పాంపిడూ మంత్రివర్గం ఏర్పడి నేటికి ఒక నెల మాత్రమే గడిచింది. (రాయిటర్)

వచ్చే జూలై 1న ఆల్జీరియాలో జనవాక్య సేకరణ

ఫ్రెంచి మంత్రిమండలి నిర్ణయం

పారిస్, మే 16

ఆల్జీరియాలో స్వయం నిర్ణయాధికారంపై జనవాక్యసేకరణను వచ్చే జూలై 1వ తేదీన జరపడానికి ఫ్రెంచి మంత్రిమండలి నిర్ణయించింది. (రాయిటర్)

సిలెండర్‌లో ఉంచడానికి వీలైన అణ్వస్త్రం

జెనీవా, మే 16

ఒక మహా నగరాన్ని నామరూపాలు లేకుండా విధ్వంసం చేయగల అణ్వస్త్రం ఐదు అడుగుల పొడవు, రెండు అడుగుల వెడల్పు ఉన్న గొట్టంలోఉంచి తరలించవచ్చునని బ్రిటన్ నేడు ప్రకటించింది

17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో ప్రసంగిస్తూ సాంకేతికంగా ఇది సాధ్యమేనని బ్రిటన్ ప్రతినిధి జోసెఫ్ గాడ్బర్ అన్నారు.

అణ్వస్త్రీకరణాడి జరగబోదని నిశ్చయంగా ఉండటం సాధ్యమే కాని బ్రిటన్ ప్రతినిధి సమావేశంలో సవాలు చేశారని పశ్చిమరాజ్యాలకు సన్నిహితులైనవారు తెలుపుతున్నారు.

నిరాయుధీకరణ ప్రథమ దశలోనే అణ్వస్త్ర వాహనాలను ధ్వంసంచేయాలనే రష్యా ప్రతిపాదనను విమర్శిస్తూ గాడ్బర్ పైవిధంగా అన్నారు.

కొద్ది పరిమాణంలో ఉండే అణ్వస్త్రాన్ని లారీలలో, లేక విమానాలలో పైనా రవాణాచేయటం ఆక్షేపణీయమనీ దీనివల్ల బలాబలాల పరిస్థితి తారుమారు కాగలదని ఆయన అన్నారు.

అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలనే తమ ప్రతిపాదనలను రష్యన్లు, యూరప్ లోను, సమీప మధ్య ప్రాంతంలోను ఉత్తర ఆఫ్రికాలోను అమెరికాకు ఉన్న సైనిక స్థావరాల ఎత్తివేతకుమాత్రమే పరిమితం చేస్తున్నారని అమెరికా ప్రతినిధి విమర్శించారు

కనీసం ఈ విషయంలోనైనా కొంత పురోగతిని సాధించేనిమిత్తం అటువంటి షరతులను విడవాడవలసిందిగా ఆయన రష్యాకు విజ్ఞప్తి చేశారు. (రాయిటర్)

పదిరోజుల విశ్రాంతికై శ్రీనెహ్రూకాశ్మీర్ రాక

కాశ్మీర్ మే 16

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పదిరోజులు సెలవుగడిపేందుకని తన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధితో కలసి విమానంలో నేడిక్కడికి చేరుకున్నారు.

ఢిల్లీ నుండి బయల్దేరేముందు పాలం విమానాశ్రయంలో, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, అసంఖ్యాకమైన ప్రజలు వారికి ప్రేమ పూరితంగా వీడ్కోలు తెలిపారు. పుష్పమాలాలంకృతులై ఆనందంగా ఉన్న ప్రధాని అక్కడ చేరిన ప్రజలతో కరచాలనం చేశారు.

భద్రతా మండలిలో కాశ్మీర్ చర్చ ఈ నెల 28 వరకు వాయిదా

ఐక్యరాజ్యసమితి, మే 16

కాశ్మీర్ సమస్యను చర్చించే నిమిత్తం రేపు జరగవలసి ఉన్న భద్రతామండలి సమావేశం ఈ నెల 28 వ తేదీనాటికి వాయిదా పడినటు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

తేదీ నిర్ణయం విషయం ఇండియా తెల్పిన అభ్యంతరాలే సమావేశం వాయిదా వడటానికి కారణం

సమావేశంతేదీ ఇండియాకు సమ్మతం కావని తేలటంతో భద్రతామండలిలోని కొందరు సభ్యులు రేపటిరోజున సమావేశం జరపటం వట్ల విముఖత వ్యక్తంచేసారు

తేదీ నిర్ణయం విషయంలో ఇండియా మాంచిన అభ్యంతరాల దృష్ట్యా కాశ్మీర్ సమస్యను చర్చించడానికి రేపు ప్రారంభం కావలసి ఉన్న భద్రతా మండలిసమావేశంవాయిదా వేయబడింది

భద్రతామండలి సమావేశానికి మరొక తేదీని ఏర్పాటు చేసే విషయంలో సంప్రదింపులు సాగుతున్నవని సమావేశ అధ్యక్షుడు డాక్టర్ జియాంగ్ సన్నిహిత వర్గాలవారు తెలిపారు. బహుశా మే 28 న సమావేశం ఏర్పాటు చేయబడ వచ్చునట.

ఈ అభిప్రాయాన్నే వెలిబుచ్చాడని పై వర్గంవారు తెలిపారు భద్రతామండలి సమావేశాన్ని నేడు ఏర్పాటు చేయాలని రేపుసమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఇండియా తీవ్రమైన అభ్యంతరాలు తెలిపిందనీ, భద్రతామండలిలో "కొద్దిమంది సభ్యులు" కూడా పాక్ ప్రతినిధి శ్రీ జుల్ఫికార్ అలీ భుట్టోకోరారు ఆయన కోరిన ప్రకారం సమావేశం ఏర్పాటు చేస్తే. సమావేశంలో ఒక ప్రతినిధి పాల్గొన బోడని ఇండియా స్పష్టంచేసింది. (రాయిటర్)

ఆల్జీర్స్, మే 16

ఆల్జీరియా మొత్తంలో జరిగిన నిన్న హత్యాకాండలో కనీసం 67మంది బలి అయి ఉంటారనీ, 40 మంది గాయపడి ఉంటారనీ సైనికాధికారులు గత అర్ధరాత్రి తెలిపారు

మరణించిన వారిలో 61 మంది మహిళలు ఉన్నారు.

BAWA POTTERIES
MANUFACTURERS OF FINE CROCKERY

డిస్ట్రిబ్యూటర్స్ అండ్ ప్రొపయిటర్స్:
బావా గ్లాస్ అండ్ క్రాకరీస్ ప్రయివేట్ లిమిటెడ్
అబిడ్ రోడ్ (ఫోన్: 85527) హైదరాబాద్
టీసెట్ రు. 8/-, లెమన్ సెట్ రు. 4/-, ఫ్రూట్ సెట్ రు 2/-
దేశమంతటా శాఖలు గలవు
క్రాకరీ కట్లరీ, గ్లాస్‌వేర్
విండో గ్లాసెస్, ప్లయిఉడ్
హార్ట్ సాఫ్ట్ బోర్డులకు
బావా పాటరీస్
న్యూఢిల్లీ-1



పంచాంగం

గురువారం
17-5-1962

శ్రీ శుభకృత్ సంవ॰ వైశాఖశుద్ధ త్రయోదశి సాయంత్రం 6-22 వరకు చిత్తతదుట 2-13 వరకూ వర్జ్యం రాత్రి 8-18 మొదలు 9-56 వరకు త్రయోదశి తిథి

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు పాయంత్రం తేజి వస్త్రనూలు తేజి నూనెదినుసులు మార్పులుండవు మిరియాలు మసాల సరకులు తేజి

రైతులకు:- అన్ని పనులకుమంచిది ఎరువులు వేయుటకు పశువృద్ధికి గట్లు బాగుచేయుటకు దున్నుటకూ మంచిది

మంచిచెడ్డలు - ఉద్యోగ వ్యాపారాలకు యంత్రములు సామానులు కొనుటకు దానాలుదాతలు చేయుటకురిజిస్ట్రేషన్ లకుతైటైల్ సెన్సస్టు పెర్మిట్లు సంపాదించుటకు బంధుమిత్రులతోవ్యవహరించుటకు మంచిది

అదృష్ట సంఖ్యలు,- 9-8-3

ఆంధ్రభూమి

గురువారం మే 17, 1962

లోపం ఎక్కడుంది?

నాగరికులనబడే పాకిస్తాన్ పాలకవర్గంకంటే ఆటవికులైన నాగజాతి విద్రోహులే కొంత నయమనిపిస్తుంది

ధాదాపు రెండేళ్ల క్రితం ఖైదీలుగా పట్టుకున్న నలుగురు భారత వైమానికులను నాగ విద్రోహులు యీ మధ్యనే విడిచిపెట్టారుగాని కర్నల్ భట్టాచార్య యింకా తూర్పు పాకిస్తాన్ చెరసాలలో మ్రగ్గుతున్నారు. మనసరిహద్దులోంచి అక్రమంగా కర్నల్ భట్టాచార్యను అపహరించి, ఆయనపై అసత్య నేరారోపణ చేసి జైలులోపడవేసి, పాకిస్తానీయులు ఒక రకమైన క్రూరమైన సంతృప్తిని పొందుతున్నారు.

వైమానికులను నాగా విద్రోహులు విడిచిపెట్టడంలో మనకు నిజంగా తోడ్పడింది బర్మాప్రభుత్వం వారినహాయం లేకపోతే మనవైమానికులింకా, ఖైదీలుగానే ఉండేవారు ఇరవై మంది నాగా విద్రోహులు వైమానికులతోనహా సరిహద్దు దాటిబర్మా పారిపోయి ఆశ్రయం కోరితే, ముందు వైమానికులను అప్పగించి తరువాత మాటాడమన్నది బర్మా ప్రభుత్వం ఆ విధంగా బర్మా వైనికాధికారులు వాళ్ళను కాపాడి సురక్షితంగా రంగూను చేర్చి మనకు అప్పగించారు

నలుగురు వైమానికుల గురించిన ఆందోళన యింతటితో తీరింది వాళ్ల ప్రాణాలను పణంగా పెట్టి సంప్రదింపులంటూ నాటక మాడడానికి లోగడ ప్రయత్నించిన కొంగల మల్లయ్యవంటి నాగా విద్రోహ నాయకుడు ఫిజోకు యింకొక్కసారి శృంగభంగ మైనది

వర్షాకాలం ప్రారంభం కావడంతో నాగావిద్రోహులపై దాడి చేయడం మనసైన్యాలకు మరింత కష్టమవుతుంది ఆ ప్రాంతం అసలే కీకారణ్యం: అందులోఎడతెరిపిలేని వర్షాలు ఇండియా అంతటికి అధిక వర్షపాతం ఆ ప్రాంతంలోనే ఈ వానకాలం తరువాతనైనా కేంద్ర ప్రభుత్వం కఠినమైన సైనికచర్య తీసుకుని విద్రోహశక్తిని సమూలంగా అణచివేయవలసి ఉంది ప్రధాని నెహ్రూ మొన్న లోకసభలో తెలియచేసిన కొన్నివిషయాలు ఆందోళనకరమైనవేకాక, మన అసమర్థతను, అజాగ్రత్తను ప్రస్ఫుటం చేస్తున్నవి నాగ విద్రోహులు బహుళ సంఖ్యలో అస్సామ్ సరిహద్దుదాటితూర్పు పాకిస్తాన్ పారిపోతున్నారు. సరిహద్దులో అక్కడక్కడ ఉన్న మన గస్తీదళాలకు "వైర్‌లెస్" పరికరాల కొరతవల్ల ఒక దళం మంది యింకొక దళానికి సమాచారం అందక విద్రోహుల పలాయనాన్ని అరికట్టలేక పోతున్నవట

అంతకన్న శోచనీయమైన స్థితి యింకొకటున్నది. ప్రమాదకరమైన రంగంలో పనిచేస్తున్న సైనిక దళాలకు అవసరమైన పరికరాలను అందివ్వలేకపోవడం క్షమార్హం కాదు గోవాపై మిలిటరీ చర్య సమయమప్పుడు కూడా, పాల్గొన్న సైనికులలో ఒక భాగానికి సరియైన పాదరక్షలు సరఫరా కాలేదనే విమర్శ వచ్చింది. మిలిటరీ శాఖలో కూడా ప్రమాణాలు పడిపోతున్నాయా ?

ప్రధాని తెలియ చేసిన మరొక విషయం చాలా ఆందోళనకరమైనది. ఆ మాట కొస్తే ప్రమాదకరమైనది కూడా నాగ విద్రోహులవద్ద పట్టబడిన ఆయుధాలు ఇండియాలో ఉత్పత్తి అయినవట మన దేశంలో ఆయుధోత్పత్తి ప్రయివేటు రంగంలో లేదు. రక్షణశాఖ కర్మాగారాలలోనే ఆయుధాలు తయారు చేస్తారు అని భారత సైన్యానికి మాత్రమే సరఫరా అవుతాయి. అటువంటప్పుడు, నాగ విద్రోహుల చేతుల్లోకి ఇండియా తయారీ ఆయుధాలెలా వెళ్ళాయి? లోకసభ సభ్యులలో ఒక్కరుకూడా యీ ప్రశ్న వేసినట్లు లేదు. తక్షణం దర్యాప్తు చేయవలసిన అంశమది మన ఆయుధాలను రహస్యంగా శత్రువులకు ఎవరో చేరవేస్తున్నారన్న మాట తేలికగా తీసుకోవలసిన అంశమేనా అది?

మొత్తం మీద అక్కడి పరిస్థితిలో సంజాయిషీ దొరకని విచిత్రాంశాలు చాలా ఉన్నాయి. లోపం కేంద్ర ప్రభుత్వానిదో, అస్సామ్ ప్రభుత్వానిదో లేక మిలిటరీ ఏర్పాట్లలో ఏదైనా అశ్రద్ధ ఉన్నదో తెలియదు.

మళ్లీ రోకటి పాట

ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘం వైఖరి రాను రాను బహు విచిత్రంగా తయారవుతున్నది. కాశ్మీర్ "సమస్య" గురించి మళ్లీ నేడు చర్చించడానికి అకస్మాత్తుగా నిర్ణయం తీసుకుంది. సర్- మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ కోరికపై పునః పునః సమావేశం అవడానికి సమితికి అభ్యంతరం లేకపోగా సరదాగాఉన్నట్లుంది. లేకపోతే నిన్న మొన్ననే నూరవసారి ఉభయుల వాదోప వాదాలూ చెవులు చిల్లులు పడేట్లు సమితి సభ్యులు విన్నారు; ఈనెల 5వ తారీకునే కాలనిర్ణయం లేకండా సమావేశాన్ని వాయిదా వేశారు

ఈ పది పన్నెండు రోజుల లోనేమళ్లీ సమావేశంఅవడానికి ఏం పుట్టె మునిగి పోయింది? సమావేశమై చర్చించె కొత్త అంశం ఒక్కటైనా ఉంటుందా? ఏమీ లేనప్పుడు వృధా రంకశోషదేనికి? లేక జఫ్రుల్లా ఖాన్‌గారి మధురమైన కంఠధ్వని మరొక్కసారి వినడానికి సభ్యులు ఉబలాట పడుతున్నారా? భద్రతా సంఘానికి పాకిస్తాన్ పట్ల ఉండే అతి ప్రత్యేకాభిమానం ప్రేమ ఉంటే ఇండియాకు అత్యంతరం లేదుగాని ఆ కారణంగా అనంతమైన సమావేశాలను జరిపి అమూల్యమైన తన కాలాన్నీ యితరుల కాలాన్ని వ్యయం చేయడం సమితికి తగని పని

ఇండియా విధాన మేమిటో మొన్ననే కృష్ణమీనన్ కుండబద్దలు కొట్టినట్లు స్పష్టంగా చెప్పారు. కాశ్మీర్‌పై మన హక్కును వదులుకోవడమనేది అసంభవం. అయితే యుద్ధ విరమణ సరిహద్దును మనకు మనమై అతిక్రమించము. పాకిస్తాన్ అతిక్రమిస్తే సహించము ఇంతతేటతెలంగాచెప్పినా భద్రతా సంఘం వినిపించుకోకుండా జఫ్రుల్లా ఖాన్‌ను సంతృప్తి పరచడం కోసం ఏవైనా వింత వింత తీర్మానాలు బనాయిస్తే ఇండియా వాటిని గుర్తించదు అందువల్ల పదే పదే పాడే యీ రోకటి పాట అందరికీ విసుగు కలిగించడం తప్ప మరొక ప్రయోజనాన్ని సాధించలేదు ఇంతకన్న ఉపయోగకరమైన కార్యక్రమం భద్రతా సంఘానికి మరొకటి లేదా?

ఆసియాదేశాలలో పత్రికల స్థితిగతులు

శ్రీ విట్టాచి వివరణ

పారిస్ మే 16

ఆసియాలో నేడు అనేక దేశాలు ప్రజాస్వామ్యదేశాలని చెప్పుకుంటున్నాయని అంతర్జాతీయ పత్రికా సంస్థ పదకొండవ వార్షికసమావేశంలో ఆసియా ప్రతినిధి ఎ. జి విట్టాచి నిన్న పేర్కొన్నారు.

కొన్ని సందర్భాలలో ప్రజాస్వామ్యాలు చాలా తొందరపాటుతో వెలకొంటున్నాయనీ గుర్తాధికారులను కూల్చడోయటం కన్న యిది చాలా ప్రమాదమైనదనీ ఎందువలననంటె ప్రజాస్వామికలక్ష్యాలను సాధించటంలో ప్రజాస్వామ్య ఆదర్శాలనే కొన్నిటిని వారు పరిత్యజించుతారని ఈ ప్రతినిధి తెలియ జేశారు

శ్రీ విట్టాచి సంస్థ నివేదికను సమావేశంలో సమర్పించారు. ఈ సంస్థలో 40 కమ్యూనిస్టేతర దేశాలకు చెందిన 1,350 మంది సభ్యులు ఉన్నారు వారిలో సంపాదకులు అనేక వార్తాసంస్థల ముఖ్యులు వార్తా పత్రికలలో, వార్తా సంస్థలో సంపాదకీయ శాఖాధ్యతలు ఉన్నవారుకూడా ఉన్నారు.

ఆసియాలో వృత్తి పట్ల ఆసక్తి తక్కువ ఉండటమే ఇబ్బందిగా ఉన్నదని, వృత్తి స్థాయిలో ఆసక్తత కలిగినంతవంటి న్యాయవాద వృత్తి జర్నలిస్టులే లేరని శ్రీ-విట్టాచి అన్నారు

పత్రికా సంస్థలలో రెండు వర్గాల వారు ఉన్నారనీ వారిలో ఒక వర్గం ప్రాథమికంగా అర్థికాభివృద్ధిలో ఆసక్తత కలిగి ఉన్నారనీ వారిలో రెండవ వర్గమైన వర్కింగ్ జర్నలిస్టులు కూడా తమ ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవడానికే ఎక్కువ ఆసక్తత చూపుతారనీ మరికొందరు తూర్పులేక పశ్చిమరాజ్యాల రాజకీయ ప్రభావాలకు లోనవుతారని శ్రీ విట్టాచి పేర్కొంటూ వారందరినీ నేను ఉపకార వేతన భక్తులంటానని శ్రీ విట్టాచి అన్నారు.

సర్క్యులేషన్ పెంచుకోవడం కోసం యువకులకు నేరాలుసెక్సు సమాచారాలను అందచేయ కూడదని టైమ్స్‌అప్ ఇండియాకుచెందిన శ్రీ జె సి జెయిన్ పేర్కొన్నారు.

సంఘ శ్రేయస్సు దృష్ట్యా యువకులకు ఆటలు, సాంఘిక విషయాలవట్ల ఆసక్తతను పెంపొందించటమే యిందుకు మార్గమని కూడా వారు సూచించారు. ఒకవేళ సెక్సు విషయాలేమైనా వారు చర్చించ దలుచుకొంటే అవి ఉత్తమ పద్ధతిలో ఉండాలని కూడా జెయిన్ సూచించారు

ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులంతా వెర్సైయిల్స్ భవనంలోనే నిన్న రాత్రి ఆతిథులు. (పి టి ఐ)

శివలంకా పురం ప్రాథమిక పాఠశాల

గ్రేడు పెంచడానికి మునిసిపాలిటీ సంసిద్ధత

విజయవాడ, మే 16

స్థానికులు తగిన వసతి కలిగించిన పక్షంలో శివలంకా పురంలోని మునిసిపల్ ప్రాథమికపాఠశాలను మాధ్యమిక పాఠశాలగా ఎంచుతారని విజయవాడ పురపాలక సంఘం డిప్యూటీ కమిషనర్ శ్రీ సయ్యద్ అహమ్మద్ గత ఆదివారం నాడు పై పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటైనసభలో చెప్పారు. (స్వ వి.)

అణుపరిశోధక ప్రయోగశాల

ఖార్టూమ్ మే 16

సూడాన్ భూగర్భ పరిశోధక శాఖ వారి అణుపరిశోధక ప్రయోగశాల యిక్కడ పని చేయ్యడం ప్రారంభించింది యీ ప్రయోగశాల అంతర్జాతీయ అణుశక్తి ఏజెన్సీ సహాయంతో నెలకొల్పబడింది ఈ ఏజెన్సీ కొన్ని పరికరాలను ఒక సాంకేతిక సలహాదారుణ్ణి యిచ్చి యీ ప్రయోగశాల యేర్పాటుకు సహాయ పడింది

(ఎ. ఎ. ఎస్. ఎస్)

రాజకీయ పర్యావలోకనం

వైట్ హౌస్‌లో "విక్రమార్క సింహాసనం"

అమెరికా అధ్యక్షుడు అధికార నివాసమైన వైట్ హౌస్‌కు మనం కథల్లో చెప్పుకొనే విక్రమార్కుడి సింహాసనానికి ఏదో సామ్యం ఉందేమో అనిపిస్తుంది ధవళ శాంతులను వెదజల్లే సమున్నత స్తంభాలకు ఆవల అంతరాంతర మందిరాలలో జరిగే నిర్ణయాలకు అంతర్జాతీయ వేదికలపై నుంచి స్వేచ్ఛా శాంతులను గురించి అమెరికా అధ్యక్ష స్థానంలో ఉన్న వ్యక్తులు ప్రవచించే ఉదాత్త భావాలకూ ఎక్కడా పొలికగాకూడా పోలిక కనిపించదు

చిరకాలంగా ప్రపంచాన్నంతా వేదిస్తున్న చిక్కు సమస్యల పరిష్కారానికై ఏదో అంతర్జాతీయ సమావేశం జరగమన్నట్టు అందరు గంపెడాశతో ఎదురుచూస్తుంటారు ఇటు వైట్ హౌస్ నుంచి అటు క్రెమ్లిన్ నుంచి అగ్రరాజ్యద్వయ అధినేతలు మంచి మార్పులంతో బయలుదేరుతారు. ఇంతలోనేఅదంతా నిష్ఫలమైన దన్నట్టుగా వార్తలు వస్తుంటాయి.

ఐసెన్‌హోవర్ శాంతి ప్రియుడుగా ట్రూమన్ కొరియాలో జరిపిన మారణహోమంతో వేసారిన ప్రపంచానికి కొంత ఆశ రేకెత్తింది. అటు రష్యాలో కూడా కృష్చేవ్ నాయకత్వం సమరసహధోరణినే వ్యక్తం చేస్తూ వచ్చింది పారిస్‌లో అధినేతలిరువురు శిఖరాగ్రస్థాయిలో చర్చలు జరపటానికి సర్వసన్నాహాలు పూర్తయి ఆ మూల భిరాట్టు లిద్దరు ప్రాన్స్ రాజధానికి చేరుకొన్నారు. కాని లాభ మేముంది వాషింగ్టన్ నుంచి బయల్దేరేముందే రష్యాలో మంచి చెడు కళ్ళారా చూసిరమ్మని విమానంతో సహా ఒక గూఢచారిని ఐసెన్‌హోవర్ పంపారు అంతకు ముందు అరడజను సార్లు రష్యా రాజధాని కళ్ళలో దుమ్ము చల్లిన పవర్స్ నిస్సహాయంగా సోవియట్ భూభాగంలో దిగిపోవలసివచ్చింది. ఒక వైపున ఇట్లాగూఢచారులు యత్నిస్తేచగా తిరుగుముంచే ఇక చర్చలేమిటని, చడామడా చేరినాలుగు తిట్టుకొని స్వదేశాలకు తిరిగివెళ్ళారు.

ఐసెన్‌హోవర్ గద్దెదిగారు కెన్నెడి అమెరికాకు అధ్యక్షులైనారు శిఖరాగ్రస్థాయిలో మరోసారి ప్రయత్నించి చూద్దామని అగ్రరాజ్యాధ్యక్షులు నిర్ణయించి ఈ సారి వియన్నా నగరాన్ని అందుకు తగినస్థలంగా ఎంచుకొన్నారు. కాని మార్పులల్లా పేరులోనే తప్ప ఆయన బయలుదేరిన వైట్ హౌస్‌లో కాదు కదా, ఏ విషయంలోను వీసమంతైన మొగ్గుచూపలేదని వాషింగ్టన్‌లో బయలుదేరేముందే కెన్నెడి జాహాటంగా ప్రకటించివచ్చారు దాంతో పారిస్ యత్నానికి పట్టిన గతే వియన్నాకు పట్టింది.

అధ్యక్షుల పరిషత్తుల విషయంలో ఎవరు గొప్పో తేలుకోవాలని పోటీలు పడి బాంబు ప్రయోగాలు సాగించిని ఫలితంగా ప్రపంచ వాతావరణం అప్పటికే విషమయమైనదని మరింత ప్రమాదకరం కాకుండా నివారించాలని ప్రముఖ దేశాలవారంతా భావించి జనీవాలో నిరాయుధీకరణ సభను ఏర్పాటు చేశారు ఇటు జనీవాలో చర్చలు ప్రారంభమైనా యో లేదో అంతకు ముందు కొన్నినెలలుగా లేనిది ఒక్క సారిగా అధ్యక్షుల పరిషత్తులను జరపవలసిందిగా కెన్నెడి ఉత్తర్వు చేసారు ఇవీవాళాంతి చర్చలకు అమెరికా తలపెట్టిన ఈ చర్య దోహద కారిఅని మాత్రం ఎవరూ అనలేదు

ఇదిట్టా ఉండగా ప్రపంచంలోని ప్రచ్ఛన్నయుద్ధ హోరుమ్రోగ్గుంపులు ఇటీవల కొంత కాలంగా పురుగప్పి ఉండటం పరిసంచ వర్గాలకు కొంత మనసుకు తెరిపి నిచ్చింది.

లావోస్‌లో కాకుమారుల నాయకత్వాన ఉన్న (నిజానికి వారంతా రక్త సంబంధీకులే) వర్గీయుల పక్షాల వారి బలాలు చాగుడు మూతలాడుకోవటం. అడవ దడపా వారి పూళ్ళు విరు విరిగ్రామాలు వారు ఆక్రమించుకోవటం ఇవి పోను మిగిలిన తీరికవేళల్లో సమైక్యం కావలసి ఆవశ్యకత గురించి చర్చలు జరుపుకొంటూనే ఉన్నారు

ఇంతలోనే ఏదో పుట్టి మునిగిపోయినట్టుగా అనిలింతకూ అది లాషోకేలో కాదు పొరుగు దేశమైన థాయ్‌లాండ్‌కు ముప్పు వచ్చిందనీ కామక్కడికి వెళ్లి ఆదుకోకపోతే ప్రపంచంలో స్వేచ్ఛాశాంతులకే ప్రమాదమనీ అంటూ అమెరికా కు చెందిన చతురంగబళాలమథాయ్‌లాండ్‌కు తరలిస్తూకెన్నెడిఆదేశించారు అనిలింతకూ కెన్నెడి కోరేదేమి? తమ పార్టీ (డెమోక్రాటిక్)కి చెందిన అధ్యక్షుడైన ట్రూమన్‌వలె తానూ ఓకొరియా పీడకలను" సృష్టించి చరిత్రలో శాశ్వత స్థానాన్ని అర్థించుకో చూస్తున్నారా? లేక ఇదంతా ఆటైట్ హౌస్ గోడల మహాత్మ్యమా ?

వినాయకుడి వీణ

డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి పదవీ విరమణ ధర్మమా అని రాజాజీకి సాలిగా వస్తెండుకు వేల రూపాయిల అదనపు భరణం లభించింది. ప్రెసిడెంటుగా రిటైరైన రాజెన్ బాబుకు కొన్ని సదుపాయాలు కలిగించవలసి వచ్చిందిగనుక, మాజీగవర్నరు-జనరల్ రాజాజీకి సైతం అదే సదుపాయాల నివ్వడానికి నిర్ణయించి కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించింది. ప్రస్తుత ప్రభుత్వానికి రాజాజీ చాలా తీవ్రమైన ప్రత్యర్థి. అయినవేళ శానివేళ ప్రభుత్వ విధానాలను దుమ్మెత్తి పోయడమే ఆయన వస్తుత కృషి. ఐనా, స్వతంత్రపార్టీ వాయకుడిగా కాక, మాజీ గవర్నర్-జనరల్‌గా ప్రభుత్వం ఆయనను గుర్తించి గౌరవించింది.

అనగా-ఆ పొదార్యాన్ని ప్రదర్శించింది పండిత నెహ్రూ. చర్చిల్ వంటి సామ్రాజ్యవాదిపైతం అంగీకరించినట్లు, నెహ్రూలో తక్కిన, లోపాలు, ఎన్ని ఉన్నా, కార్యదక్షం ఆనేది ఆయన రక్తంలో లేదు అంతటి మహౌదార్యం మన తక్కిన రాజకీయ నాయకులలో ఎందరి కుంది?

* * *

మాజీ రాష్ట్రపతిగా పాట్నా రేరుకున్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చుట్టూ అప్పుడే భక్తులూ, ఆశితులూ, కోలాహలంగా చేరుతున్నారు. ఆయన భవిష్యత్ కార్యక్రమమేమిటని ప్రశ్నిస్తున్నారు ఒక్క వారపత్రికను నడపవలసిందిగా కొందరుశ్రేయోభిలాషులు అప్పుడే ఆయనను ప్రోత్సహిస్తున్నారు. తొల్లి గాంధీజీ నడిపిన "హరిజన్" వారపత్రిక పద్ధతులలో ఒక కొత్త పత్రికను రాజెన్ బాబు ప్రారంభిస్తే బాగుంటుందని వాళ్ళ సలహా.

మాజీ గవర్నర్-జనరల్ రాజాజీ యిదివరకు నుండీ ఒక వారపత్రిక నడుపుతున్నారు. అయితే అది కేవలం స్వతంత్రపార్టీ ప్రచారానికి, కాంగ్రెస్ పార్టీని, నెహ్రూను దుమ్మెత్తి పోయడానికి నడుపుతున్న పత్రిక. అలనాటి హరిజన్‌కూ నేటి రాజాజీగారి పత్రికకూఎక్కడా పోలికలేదు. హేతుబద్ధతల నలహాలను పాటించి రాజెన్ బాబుకూడా వార పత్రికను ప్రారంభిస్తే, మాజీ రాజ్యాధినేతలందరూ వారపత్రికలను ప్రారంభించే సంప్రదాయం ఒకటి ఏర్పడేటట్టుంది.

* * *

అనాడు గాంధీజీ "యంగ్ ఇండియా", "హరిజన్" వంటి వార పత్రికలను నడిపారంటే అప్పటి పరిస్థితి వేరు; అప్పటి అవసరాలు వేరు. నేడు రాజాజీ నడపుతున్నారంటే, రాజాజీ సంగతే ప్రత్యేకమైనది. సందర్భాన్నిబట్టి ఆయన ఏ పని పడితే అపని చేయగలరు. సేలమ్ మునిసిపాలిటీ చైయిర్మన్‌గా రాజకీయ జీవితం ప్రారంభించిన రాజాజీ మద్రాసు ముఖ్యమంత్రి అయి కేంద్రంలో మంత్రి అయి. బెంగాల్ గవర్నరయి, ఇండియా గవర్నర్ జనరల్ అయి, గద్దె దిగిపోయాక మళ్ళీ కేంద్రమంత్రి అయి. మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయారు. "ఏకమేవా ద్వితీయమ్" అన్నట్లు, చివరకు మళ్లీ సేలమ్ మునిసిపాలిటీ అధ్యక్షపదవి అలంకరించినా అలంకరించగలరు అమాయకులు ఎవరైనా వాళ్ళన్నిస్తే "కర్మణ్యే వాధికారస్తే" అనే గీతాశ్లోకాన్ని బోధించి దిగ్భ్రాంతుణ్ని చేయగలరు.

* * *

డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారికి అటువంటి చాతుర్యాలు ఎన్నడూ వంటబట్టలేదు. సాత్వికులలో పరమ సాత్వికుడాయన నిరుపమ సౌజన్యమూర్తి. భారత జాతికి ఆయన చేయవలసిన మేలు యింకా చాలా ఉన్నది అందులో ఒకటి వార పత్రిక నడపడం కాదు. ఒక రకంగా చూస్తే దేశంలో ఉన్న వత్రికలన్నీ ఆయనవే ఆయన ప్రవచనాలను, సందేశాలను పత్రికా వర్గమంతా ఎప్పటికప్పుడు జాతికి అందచేస్తూనే ఉంటుంది ఇక వేరే ఒక పత్రిక నడిపే శ్రమ ఆయనకెందుకు?

సుమారు అర్ధశాబ్దపు రాజకీయ జీవితాన్నీ, స్వతంత్ర భారతదేశపు మొదటి రాష్ట్రపతిగా పన్నెండేళ్ళ జీవితాన్ని సింహావలోకనంచేస్తూరాజెన్

(మిగత 8వ కాలంలో)

జనవాణి

బేసిక్ జీతంతో కరువు భత్యం విలీనం

ఆర్యా

"మొట్టిన వాడిచేయి గట్టిదల"నమ్మి కాబోలు శాస్త్రి ప్రభుత్వం ఎస్. జి జి వోల నిమిత్తం కరువు భత్యాన్ని జీతం (బేసిక్)తో కలిపి శివో విడుదలచేసి స్థానిక సంస్థల. ఏ. చాయతీల ఉద్యోగుల పరిస్థితి కల్పించ లేదని ఉద్యోగుల్లో నిస్పృహ అశాంతి కలిగింది ఒకే విధమైన విధులు నిర్వహించే ఉద్యోగాలతో యీ విధాన్ని వర్గయుక్తమైన- ద్వంద్వ విధానం ఎందుకు అమలు చేస్తోందో ప్రభుత్వం ప్రకటించదు. కనీసపు మేలు మాత్రమైన జరుగు తున్నాయి జీవోను ఓ ప్రక్క నాగ్ గెజిటెడ్ ఉద్యోగులకు వర్తింపజేస్తూ-మరోప్రక్క స్థానిక సంస్థల ఉద్యోగులకీయని కారణమేమిటో అమాయ్యం! అశాంత్యనీయగూడ.

దరవరలు ప్రజాశికల పుణ్యమా అంటూ బరువు మోపుతున్న-సిలిగిపోతున్న ప్రభుత్వం ఉద్యోగులు గౌరవంగా మనలేక పోతున్నారు. యింటిల్లిపాదీ పనులు చేసుకుంటేగాని గడవని స్థితి మన దెందుకుండాలి? మద్రాసు రాష్ట్రంలో స్థితి మనకెందుకు రాగూడదూ అని ఉద్యోగులు తీవ్రంగా కోరుకుంటున్నారు. ఆ మంచిరోజుల దెదురు చూస్తున్నారు.

ప్రభుత్వ యంత్రాంగం వక్రమంగా సహకారంతో సాగిపోవాలని అభిలషించే శ్రీ సంజీవరెడ్డిగారు ఎస్. జి. జీవోల కిస్తున్న కనీసపు సహాయంగల- "బేసిక్‌తో కరువు భత్యంకలిపే జీతాల స్థానిక సంస్థల ఉద్యోగులకూ వర్తించేటట్లు తక్షణం ఉత్తర్వులు వెలువరాలని ఆశిస్తాం. వాస్ గెజిటెడ్ ఉద్యోగుల వలెనే స్థానిక సంస్థల ఉద్యోగులకు యిట్టి జీవోద్వారా న్యాయం కలిగిస్తారని ఆశిస్తా- 'రాజూవా'

రాజమహేంద్రవరం

విద్యుచ్ఛక్తి రేషనింగ్

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో ప్రవేశపెట్టిన విద్యుచ్ఛక్తి రేషనింగ్‌కు కారణాలను అర్థంచేసుకోగలం. కాని ప్రభుత్వం గమనించవలసిన విషయాలు కూడా కొన్ని ఉన్నాయి. ఈ రేషనింగ్ వేసవికాలం ప్రవేశించబోతుండగా (ఏప్రిల్ ఒకటి నుంచి) అమలు పరచారు. వేసవిలో హైదరాబాద్‌లో ఉండే మధ్య తరగతి కుటుంబాలవారికి బయట పడుకోడానికి అవకాశం లేక పంకాలు వాడుకోవలసి వస్తుంది. అంటే ఎక్కువ విద్యుచ్ఛక్తి ఖర్చు. అదే వేళలో పరీక్షలుకూడా ఉంటాయిగనుక విద్యార్థులు రాత్రిళ్లు బాలా సేపు చదువుతుంటారు. అంటే మళ్ళీ విద్యుచ్ఛక్తి ఖర్చు ఎక్కువ. ఇవేగాక నగరంలో విద్యుచ్ఛక్తి వినియోగదార్లు పలువురు అద్దె ఇళ్ళలో ఉంటారు.

ఒకకుటుంబం ఒకఇంటిలో ప్రవేశించడానికి ముందు ఆ ఇళ్లు కొంతకాలం ఖాళీగా ఉండవచ్చు అందువల్లకొంతమేర నిర్ణయించడంలో పేచీవస్తుంది. దాని వల్ల కొత్తగా అద్దెకువచ్చిన వినియోగదారుకు ఇబ్బంది కలుగుతుంది, ఇదేకాక ఇంట్లో ఏదైనా శుభకార్యం వంటిది ఉంటే ఇంకా ఖర్చుఎక్కువ.గనుక రేషనింగ్ అమలు పరచేటప్పుడు అధికారులు ఈ అన్నివిషయాలను దృష్టిలో ఉంచుకోవాలి,

ఒక వినియోగదారు

సంగ్రహవార్తలు

కైరో, మే 16

ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు కమ్యూనిస్టు 1958 సంవత్సరం నుండి దేశాల నుండి నేటి వరకు 224 మిలియన్ పౌండ్ల (628 మిలియన్ డాలర్ల) సహాయం లభించినట్లు అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం విడుదల చేసిన ఒక ప్రకటన వల్ల తెలుస్తున్నది.

* * *

లండన్, మే 16

నైజీరియా సెయింట్ మేరీ బాలికలను యిద్దరిని విడదీయుటకు శస్త్రవైద్యులు ప్రాథమిక శస్త్రచికిత్సను నిన్న జయప్రదంగా నిర్వహించారు

బాలికలు యిద్దరు క్షేమంగా నేఉన్నారని ఒక మెడికల్ బులిటన్‌లో తెలియజేయబడింది. ఇప్పటికీ పాపలిద్దరి వయస్సు నాలుగున్నర నెలలు.

(ఏ. పి.)

* * *

టోక్యో, మే 16

మామూలు వాతావరణం కంటె 8వేల రెట్లు అధిక వేడనం 8వందల సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రతలలోనే శాము పారిశ్రామిక వజ్రాలను ఉత్పత్తి చేసినట్టు జపాన్ ఎలక్ట్రిక్ పరిశ్రమకటి వేడిక్కడ ప్రకటించింది.

* * *

హైదరాబాద్, మే 16

గాంధీ స్మారకనిధి ఆంధ్రశాఖ ఆధ్వర్యంలో రామకోటిలో 18 వ తేదీన "అధ్యయనమండలి" సమావేశము శ్రీ స్వామి రామానందు అధ్యక్షతన క్రింద జరిగినది. శ్రీ యన్. బాలసుందరి శ్రీ వి. కోటేశ్వరశర్మ. శ్రీ మహాదేవ్ శ్రీ యన్. రామానందు ప్రపంచశాంతిగూర్చిప్రసంగించిరి. హింస హింస సృజించు దేవుని తండ్రిగా భావించనివుడే సర్వ మానవ సహోదరత్వము! నిర్దించునని గాంధీజీ బోధించిన సత్యము, ప్రేమ సిద్ధాంతములపై ఆధారపడిన అహింసా అపరిగ్రహ పాలనామ- అస్తేయ, అభయాదులే శాంతిని నిర్మించగలవని వివరించిరి

నగరంలో రోడ్డు రవాణా అధికారుల సమావేశం

వచ్చేనెల 11న ప్రారంభం

(ఆంధ్రభూమి వార్తినిధి)

హైదరాబాదు, మే 16

రోడ్డు రవాణా అధికారుల సమావేశం వచ్చేనెల 11, 12 తేదీలలో ఇక్కడ జరుగనున్నది. ఈ సమావేశానికి రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభోత్సవం చేస్తారు. హోంసెక్రటరీ శ్రీ ఇ. రామచంద్రరావు అధ్యక్షత వహిస్తారు.

(రెవ కాలం తరువాయి)

బాబు గ్రంథాలు తరిచిస్తే వేటి తరం వారికో కాక భావి తరాలవారికీ, భావి చరిత్రకారులకూ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ఎందేతంటే రాజెన్ బాబు రాజకీయ నాయకులు మాత్రమే కాదు, నవభారత నిర్మాతలైన మహానాయకులలో ఒకరు. ఆయన అనుభవాలూ, జ్ఞాపకాలూ గ్రంథస్థం కావడం చాలా అవసరం.

పోగా అగ్రనాయకుడుగా, నెహ్రూ, రాధాకృష్ణన్‌లకు అంతరంగికుడుగా రాజెన్ బాబు చేయగలిగింది కూడా చాలా ఉంది. ముగ్గురి అభిప్రాయాలూ ముప్పేట జడగా ఎల్లప్పుడూ ఉండక పోవచ్చును కాని ఒకరి ప్రభావం యింకొకరి మీద ఉండక తప్పదు. ముగ్గురూ ధర్మామరక్తులే గనుక, ముగ్గురి ధ్యేయమూ దేశాభ్యుదయం ద్వారా లోకకల్యాణమే కనుక, రాజ్య రథం నడిపేవారికి రాజెన్ బాబు ఆధ్యాత్మికాలంబనగా ఉండి బలాన్ని చేకూర్చవచ్చును. అటువంటి అధికృతి ఆయనకు తప్ప మరే నాయకుడికి ఉంది?

* * *

భూజీ రాష్ట్రపతి అంటే యిప్పటికి మన కొక్కరే ఉన్నారు గనుక సంప్రదాయాలను ఏర్పరచడంలో యిబ్బందులుండవు. కాని-మాజీ గవర్నర్లు వలువురున్నారు. వారి విషయంలో ఎటువంటి సంప్రదాయాలను ఏర్పరచాలో ఎవరూ ఆలోచిస్తున్నట్లు లేదు. అసలు ఆ సంగతే ఎవరూ పట్టించుకోవడం లేదు. రాష్ట్రపతి పదవి విరమించాక రాజెన్ బాబు తాను అన్ని పార్టీలకూ అతీతంగా ఉంటానన్నారు. కాని గవర్నరు పదవి విరమించిన వారు పాటించవలసిన నియమాలేమిటి? వెంటనే వారు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తూంటే ఏమిటో ఎబ్బెట్టుగా ఉంటుంది. ఉదాహరణకు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావుగారు. ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా పదవి విరమించాక, తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేసి రాజ్యసభలో సభ్యత్వం పొందనున్నారు. మధ్యప్రదేశ్‌లో మొన్నటి ఎన్నికలలో కాంగ్రెస్ అంతగా పరాజయం పొందడానికి

సైనిక ప్రయోజనాలకు అంతరిక్షం ఉపయోగం

:(o):

నిషేధి చాలని అమెరికా ప్రతిపాదన

జెనీవా మే 16

అంతరిక్షాన్ని సైనిక ప్రయోజనాలకు ఎవరూ వినియోగించుకోకుండా తక్షణమే నిషేధించబడాలని అమెరికా ప్రతిపాదించింది

సోమవారంనాడు ఇక్కడ 17-రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో అమెరికా, బ్రిటిష్ వర్గ సభ్యుడు లార్డ్ చార్లెస్ సైల్ ఈ ప్రతిపాదనను ప్రవేశపెడుతూ దక్షిణ ధ్రువాన్ని శాంతియుత కార్యాలకు మాత్రమే ఉపయోగించాలన్న మూత్రాన్ని ఇప్పుడు అంతరిక్షానికి కూడా వర్తింపచేయాలన్నారు.

అంతరిక్షాన్ని సైనిక ప్రయోజనాలకు ఉపయోగించకుండా నివారించటం ఈ సమావేశానికి లభిస్తున్న "గొప్ప అవకాశాలలో" ఒకటి అన్నారాయన.

"అంతరిక్షం సైనిక ప్రయోజనాలకు ఉపయోగించబడకుండా నివారించబడుతుందా? లేక ఆయుధాల పోటీకి అది "కూడా మరొక రంగం కాబోతుందా? అని ఆయన ప్రశ్నించారు

అంటార్కిటికా సంధి పద్ధతిలో తక్షణమే అంతరిక్షం విషయంలో కూడా చర్య తీసుకోవాలని స్టేట్ కోరారు (అంటార్కిటికా సంధి మీద 1959 డిసెంబరు 1 న అమెరికా రష్యా మరి 10 దేశాలు సంతకాలు చేసినవి అంటార్కిటికా ప్రాంతంలో ఎటువంటి సైనిక ప్రయోజనాలకు యత్నించకూడదని ఆ సంధి నిషేధిస్తున్నది)

ఈ ధ్రువ సీమను శాంతి కార్యాలకు మాత్రమే ఉపయోగించాలని సంధి దేశాల్లో ఎవరైనా ఈ విషయం ఇష్టం వచ్చిన రీతిగా పరిశీలించుకోవచ్చునని ఇందుకు గాను ఎప్పుడైనా పరిశీలన మీదుగా విమానాలు వెళ్ళవచ్చునని అంటార్కిటికా సంధిలో ఉన్నది

సమితి అధ్వర్యాన అణు శక్తి మీద అంతర్జాతీయ కంట్రోలును ఏర్పాటు చేయాలని కోరుతున్న బరూక్ పథకాన్ని (1946 జూన్ 14) రష్యా నిరాకరించిందన్న విషయాన్ని శ్రీ సైల్ జ్ఞాపకం చేశారు

"ఆనాడు అదిగమక అమోదించబడి ఉంటే ఈనాడు ఈ సమావేశానికి ఇంత క్లిష్టమైన సమస్యలు ఉండేవి కావు" అన్నారు అమెరికా ప్రతినిధి

దక్షిణ ధ్రువ సీమ (అంటార్కిటికా)కు సంబంధించినంతవరకునైనా సమయంలో సముచిత చర్య తీసుకొనాలని బిందన్నారు శ్రీ సైల్

అదే కాకుండా ఆ మొత్తం సీమలోని సోవియట్ కేంద్రాలను పరిశీలించటానికి సంధి అమలు జరుగుతున్నదీ లేనిదీ చూడటానికి అంటార్కిటికా సంధి విషయంలో సోవియట్ యూనియన్ అంగీకరించినది కనుక అక్కడ అణు ప్రేలుళ్లు లేదా ఇతర సైనిక చర్యలేవీ జరగటంలేదన్న నమ్మకం కల్గించుకొనేవీలున్నది' అన్నారాయన

అంతరిక్షం విషయంలో అమెరికా చేసిన ప్రతిపాదనలకూ నిరాయుధీకరణకు సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన ముసాయిదాలో దీనికి సంబంధించి చేసిన ప్రతిపాదనలకూ ఈ క్రింది సామ్యాలు ఉండటం ప్రోత్సాహం కల్గిస్తున్నదన్నారు అమెరికా ప్రతినిధి ఆ సామ్యాలిని

1. అంతరిక్షాన్ని శాంతి కార్యాలకు మాత్రమే ఉపయోగించాలని ఇరువురి ప్రతిపాదనలూ చెబుతున్నవి

2. జన మారణాయుధాలను అంతరిక్షంలోకి ఎవరూ ప్రయోగించకుండా నిషేధించాలని ఉభయుల ప్రతిపాదనలూ కోరుతున్నవి

3. శాంతియుత కార్యాల కోసం అంతరిక్షంలోని పంపే ఉపగ్రహం ప్రయోగం సంగతి ముందుగానే తెలియచేయాలని ఇద్దరి ప్రతిపాదనలు కోరుతున్నవి.

అమెరికా పథకంలో అంతరిక్ష శాంతి ప్రయోజనాలను పెంపొందించగల మూల లక్షణాలు నాలుగు ఉన్నవని అంటూ శ్రీ సైల్ వాటిని ఇట్లా వివరించారు.

1. జన మరణాయుధాలను అంతరిక్షంలోకి పంపకుండా ఉండటం 2. అంతరిక్ష పరిశోధనలలో శాంతియుత సహకారం కి ఉపగ్రహాల ప్రయోగం గురించి ముందుగా చెప్పడం వాటిని ప్రయోగించి ముందుతరానికి చేయటం

4. వ్యోమ నౌకలను ప్రయోగించటానికి పరిమితులే ప్రయోగ రాకెట్ల బూస్టర్లకి పరిమితి ఏర్పరచటం.

జనమారణాయుధాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టటం చేయించటానికి ప్రయత్నించటానికి తగినంత శక్తి దేశాలకు ఇప్పుడే లేదనీ శ్రీ సైల్ అంగీకరించారు

అయినప్పటికీ ఏ అణుశక్తి రాజ్యమైనా ఈ వ్యోమ నౌకలను అడ్డాయిగా ఏ యోజనలకునియోగించదని చెప్పటానికి వీలులేదు నిజమైన లేదా ఊహాజనితమైన, లేదా మానసికమైన ఆధిక్యతను సాధించాలన్న కోరికవల్ల లేదా ఇతరులు తనకంటే మించిపోతారన్న నమ్మకం కోసం గాని ఇటువంటి ప్రయత్నం జరిగే అవకాశం ఉన్నది

అన్నారాయన

అంతరిక్ష సమస్యలను ఆలోచించటంలో చురుకైన ధోరణి అవసరమన్నారు అమెరికా ప్రతినిధి

"ఈ రకమైన ఆలోచనా ధోరణి సహకార దృష్టి చేరితే అంతరిక్షాన్ని మానవుడి శాంతి ప్రయోజనాల కృషికి ఊపూ ఉత్సాహం ఇచ్చేదిగా పదిలపరిచి భవిష్యత్తులో అదొక యుద్ధరంగం కాకుండా నివారించగల ఒప్పందానికి దారితీయగలవు" అన్నారాయన.

బీడి కార్మికుల కనీస వేతన నిర్ణయకమిటి పర్యటన

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు మే 16

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చే నియమించబడ్డ బీడి-కార్మికుల కనీస వేతనాల నిర్ణయ కమిటీ ప్రభుత్వసభ్యులు చీఫ్ ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ సుబ్బరావు (అధ్యక్షులు) శ్రీ సి. కె రెడ్డి (ఉపాధ్యక్షులు) మరియు రీజనల్ ఫ్యాక్టరీస్ యిన్‌స్పెక్టరు శ్రీ క్రిష్ణస్వామి (కార్యదర్శి) 7 వతేదిన సాయంత్రము నిజామాబాదు వచ్చారు బీడి మజ్దూర్ సంఘ అధ్యక్షులైన శ్రీ అనంతరెడ్డి (వకీలు) యజమానుల ప్రతినిధులు శ్రీయుతులు సయ్యద్ మొహమ్మద్ తాహాసాహెబ్ పూల్‌చంద్ గిర్రాజ్‌మల్ కమిటీ సభ్యులతో కలసి తమతమ కోర్కెలను వాదాలను బలపరుస్తూ వాదించారు.

బీడి ప్యాకింగ్ చేయు కార్మికులకు కనీసం నెలకు జీతం రూ 70 లు పల్లెల బ్రాంచీలనుండి తట్టలలో బీడీలను తెచ్చు కార్మికులకు కనీసం నెలకు రూ. 60 లు జీతము మరియు బీడీలను తయారు చేయువారికి వెయ్యికి రూ 2 లు యివ్వవలెనని కార్మిక ప్రతినిధులు డిమాండు చేశారు.

(స్వ: వి)

కృష్ణాజిల్లాలో కాంగ్రెస్ వారిపై క్రమశిక్షణ చర్యలు

(ఆంధ్రభూమి విలేఖరి)

హనుమాన్ జంక్షన్, మే 16

ఈ జిల్లాలోని గన్నవరం నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కలపాల సూర్యప్రకాశరావుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీతో కలసి కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేసిన తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యల్ కనకయ్య పైన ఇలాగే నూజివీడు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేక ప్రచారం చేసారు. శ్రీ సురెడ్డి సీతారామయ్య శ్రీ దాసరి వెంకట సుబ్బయ్య

ఇదేవిధంగా మైలవరం, నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని వోడించుటకు కృషి చేశారు శ్రీ యన్. వి. జి ఆర్. నరసింహారావు (జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు,

ఇదేవిధంగా మరికొందరిపై క్రమశిక్షణా చర్య తీసుకొనవలసిందిగా అయా కాంగ్రెసు అభ్యర్థులు ప్రదేశ్ కాంగ్రెస్ ఆఫీసుకు తెలియజేసినట్లుగా తెలిసింది ఆపై ప్రదేశ్ కాంగ్రెసు వారు జిల్లా కాంగ్రెసు వారిని ఎంక్వయిరీ చేసి రిపోర్టులు పంప వలసిందిగా కోరారని. తెలిసింది. ఇందు నిమిత్తం కృష్ణాజిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ యం. ఆర్ అప్పారావు అధ్యక్షతను మరో ఇద్దరు సభ్యులు శ్రీ చెన్నుపాటి రామకోటయ్య. శ్రీ మరిపిల్లి చిట్టిగార్ల మకమిటిగా వేశారనీ వారుత్వరలో ఎంక్వయిరీ చేసి రిపోర్టును ప్రదేశ్ కాంగ్రెస్ ఆఫీసుకు చేర్చగలరని తెలిసింది.

నాలుగు గ్రామాలలో అగ్నిప్రమాదాలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు మే 16

మద్నూరు తాలూకా విజల్ వాడి గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద కారణంగా 16 యిండ్లు కాలిపోయాయి. సుమారు 10 వేల రూపాయిల నష్టం కల్గింది. నిజామాబాదు పట్టణంలోని గుర్బాబాదిలో 16 గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. వట్టవగలు కూనేపల్లి గ్రామం లో అగ్ని ప్రమాదం వల్ల 4 యిండ్లు కాలిపోయాయి. నష్టం సుమారు వెయ్యి రూపాయలది వుండవచ్చునని అంచనా. మాధాపురం గ్రామంలోని రెండు హోటళ్ళు అగ్ని ప్రమాదంలో కాలిపోయాయి. నష్టం సుమారు మూడు వేల రూపాయలది జరిగింది.

"మధుర జీవనం" కృతి సమర్పణ

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు, మే 16

ఇక్కడకు 2 మైళ్ల దూరంలో వున్న కొవ్వలి గ్రామంలో నిన్నటి రోజున సుప్రసిద్ధ రచయిత శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య వ్రాసిన "మధుర జీవనం" కృతి సమర్పణోత్సవం ఏలూరు న్యాయవాది శ్రీ కలగర నాగభూషణం అధ్యక్షతను జర్గింది

"సాహితి, పత్రికా సంపాదకులు ప్రముఖ కవులు విమర్శకులు అయిన శ్రీ సామవేదం జానకిరామ శర్మ ఈ ఉత్సవానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇట్లా అన్నారు.

లౌకిక సంబంధాలలో చిక్కుకొని, క్రిందా మీదా పడేవారికి ఉత్తమమైన ఆనందానుభూతిని కల్గించే ఇలాంటి సాహిత్య సమావేశాలలో పాల్గొనడం ఒక చక్కటి అనుభూతి మైత్రి ఒకబంధం లాంటిది అలాంటి మైత్రి ద్వారా అనేకమందిని పరిచయం చేసుకొనడానికి ఇది ఒక చక్కటి అవకాశం అందుకే ఈ సమావేశంలో పాల్గొనలేకుండా వుండలేక పోయాను

కృతి కర్త శ్రీ వెంకటసుబ్బయ్య కృతి భర్త శ్రీ వేగుంట కనకరామ బ్రహ్మం గారు నాకు ఆప్తులు ఎక్కడ మనోహరమైన ఆకృతి ఉంటుందో, అక్కడ ఉత్తమ గుణాలు కన్పిస్తాయని ఒక ఆరోక్తి వుంది.

శ్రీ సుబ్బయ్య నిజంగా మధుర జీవనం గడిపేవారు జీవితంలో సమరస భావంతో తృప్తితో. ఆనందంతో వయస్సు మళ్లి నప్పటినుంచి అనుభవాలను క్రోడీకరించి ఉత్తమ స్థితి పొందడానికి చక్కగా వ్రాశారు. అనేక ఘట్టాల్లో మనిషి ఏ విధంగా ఆనందం పొందడానికి వీలువుంటుందో చాలా వివరంగా పేర్కొన్నారు.

ప్రాచీన విజ్ఞానపట్ల ఏహ్యభావం యువకుల్లో వ్రబలిపోతున్న ఈరోజుల్లో ప్రాచీనమూ, కొత్తనూ మేళవించి తమలోని ఉత్తమ భావాలనూ అనుభవాలనూ అద్భుతంగా వివరించారు శ్రీ వెంకటసుబ్బయ్య మిక్కిలి ప్రశంసనీయంగా వుంది"

కృతిభర్త శ్రీ రామబ్రహ్మంగురించి శ్రీ శర్మ ఇట్లు ప్రసంగించారు.

"మధురజీవనం లాంటి ఉత్తమ గ్రంథాన్ని కృతిగా స్వీకరించే ఉత్తమ గుణాలు ఆయనలో వున్నాయిలోకంలో భిన్న భిన్న భావాలు గల మనలో సాహిత్యం దూరంగా వున్నా దగ్గరగా వున్నా మంచితనం విశాల దృక్పథం కల్గిస్తుంది.

సాహిత్య పిపాస అనేది పూర్వజన్మ సుకృతం ప్రకృతిలో ఆనందం అని చెప్పుకో దగింది కావ్యానందం అదే రసానందం. ఎంతో పూర్వజన్మ సుకృతం వుంటే తప్ప కావ్యానందం పొందాలని వుండదు.

సాహిత్యం వల్లనే మనం మనుషులమని పించుకుంటాం ఎవరైతే కావ్యానందం అనుభవించలేరో. వారుజీవితంలో సంసారంలో కూడా రసానందం అనుభవించలేరు. ఇది కృషి ఫలితంగా వస్తుంది ఆ కృషి శ్రీ కనక రామబ్రహ్మం గారిలో వుంది

శ్రీ వెంకట సుబ్బయ్యగారు ఇంత చక్కటిగ్రంథాన్ని వ్రాయడం శ్రీరామబ్రహ్మంగారు పుచ్చుకొనడం ఎంత గొప్ప విషయం? ప్రతిఫలం ఆశించకుండా రెండు హృదయాలూ మిళితమై కావ్యానందం పొంది వారి సహృదయతను తెలియ జేస్తుంది.

అడుగడుగుకీ ఏది మంచిదో, ఏది చెడ్డదో చెప్పడానికి ఈ మధురజీవనం చక్కగా ఉపయోగపడుతుంది"

కృతికర్త శ్రీ వెంకటసుబ్బయ్య తమ కవితా కుమారిని కృతిభర్తకు నూతన వస్త్రాలతో, చందన శాంబూలములతో. సమర్పించారు. కృతిభర్త శ్రీ రామబ్రహ్మంగారి తరపునకూడా కృతికర్తకు నూతన వస్త్రాలు, శాంబూలాలతో సత్కరించారు.

అనంతరం శ్రీ వెంకటసుబ్బయ్య క్రింది విధంగా మాట్లాడారు

"నేను బాగా మాట్లాడలేను పోతే వ్రాయడం సంగతి, ఉన్న అనుభవాన్ని ఈ గ్రంథంలో పదిమీకరించాను మొదట్లో ఈ పుస్తకం వ్రాయాలని అనుకోలేదు. పౌద్దవాజ్మయ్య శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య 22 వందల పేజీల గ్రంథం వ్రాశారు. అయితే అంతపెద్ద గ్రంథాన్ని చదవడానికి ఇప్పుడు పాఠకులకు ఓపిక లేదు "మధుర జీవన" అంటే పుస్తకాలు ఇంగ్లీషులో చాలా వున్నాయ్ కాని తెలుగులో ఇలాంటి పుస్తకం రాస్తే బాగుంటుందనిపించింది పుస్తకంవ్రాయడానికి శ్రద్ధ శ్రమ తీసుకున్నట్లే శీర్షిక పెట్టడానికి కూడా నేను నలుగురితో చర్చించాను. చివరకు "మధుర జీవనం" అని నామకరణం చేశారు.

"నువ్వు లోకాన్ని మార్చేముందు. నీలో మార్పు ముండు ఆ బాబి" అనేది ఈ గ్రంథానికి మూల సూత్రం,

శ్రీ యుతులు రామకృష్ణా రెడ్డి (స్థానిక సి ఆర్ రెడ్డి కళాశాల అధ్యాపకులు) వడ్ల పట్ల రామచంద్రరావు రంధి సోమరాజు పి. వి. రత్నం అడ్డాల్యులు, లింగమనేని రాయ్యు నందిగం సూర్యనారాయణ మూర్తి' స్వామి ప్రసాద్ (వేదాంత విశారద) 'మధుర జీవనం' గ్రంథ విశిష్టతను గురించి మాట్లాడారు.

ఈ ఉత్సవానికి శ్రీ యుతులు వేగుంట సూర్యప్రకాశరావు దశరథరామయ్య ప్రెదపాడు వంచాయతీ సమితి అధ్యక్షులు) వల్లభనేని శాశీ విశ్వనాథం కొమ్మారెడ్డి బాపయ్య చౌదరి (స్వతంత్ర పార్టీ నాయకులు) గూడవల్లి నరసింహారావు (హిందీ పండితులు) ఇంకా అనేకమంది సాహితీ ప్రియులు హాజరయ్యారు

ఇంతకు శ్రీ వెలమాటి పద్మనాభం గారు చక్కటి విందు చేశారు మధ్యాహ్నం విశాల సహకార సంఘ అధ్యక్షులు శ్రీ వెలమాటి చిన్న పద్మనాభం అల్పాహార విందు చేశారు. శ్రీ వెలమాటి శ్రీమన్నారాయణ మూర్తి నూతన వస్త్రాలతో కృతి కర్తను అలంకరించారు.

తిరిగి ఉద్యమం ప్రారంభించ టానికి సిలన్ తమిళుల నిర్ణయం

కొలంబో మే 16

గతసంవత్సరం సిలన్‌లో తమిళుల హక్కుల కొరకు ఫెడరల్ పార్టీ ఆందోళన జరిపిన త్రవిడు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటం పాఠకులకు విదితమే

జూన్ నెల 5వ తేదీ సంతాపదినంగా పాటించి సమ్మె జరపాలని ఫెడరల్ పార్టీ నాయకుడు శ్రీ చెల్వా నాయకం గతరాత్రి తమిళులను కోరారు కానీ పార్టీ నాయకులు మాత్రం తమిళుల భాష హక్కులు సాధించ బడేవరకు ఉద్యమంకొనసాగుతునే ఉండాలని బహిరంగ సభలలో చెల్లడించారు

తమిళ భాషకు సమాన ప్రతిపత్తి ఇవ్వకుండా సింహళ భాషకే ప్రాముఖ్యత చ్చిదానినిరాష్ట్రభాషగా గుర్తిస్తు చేసిన శాసనం పట్ల ఫెడరల్ పార్టీ ఆందోళనకు జూన్ 5వ తేదీ ఒక గుర్తునికూడా చెల్వా నాయకడు అన్నారు గతసంవత్సరం ఫిబ్రవరి నెలలో ఫెడరల్ పార్టీ శాసనోల్లంఘన ఉద్యమం, ప్రారంభించిన పంద్రంలో ఆపార్టీ ఒక సంవత్సరం నిషేధించ బడింది

తమిళ భాషా ప్రాంతాలకు ప్రత్యేక ప్రతిపత్తి తోస్విసీ మాదిరి రాజ్యాంగాన్ని సిలన్‌కు కూడానిర్దేశపరచాలని ఫెడరల్ తమిళులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరల్ పార్టీ వారు కోరుతున్నారు. అన్నారు.

సాంకేతిక విద్యారంగంలో రష్యా సాధించిన అభివృద్ధి

:(o):

శ్రీ సి. వి. డి. మూర్తి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాదు, మే 16

విప్లవం తర్వాత రష్యాలో విద్యా రంగంలోను ప్రతే కించి సాంకేతిక విద్యారంగంలో విశేషమైన అభివృద్ధి సాధించబడిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ సి. వి. డి మూర్తి యిటివల ఇంజనీర్ల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ శాస్త్రపరిశోధన సాంస్కృతిక వ్యవహారాల శాఖ సాంస్కృతిక సహకార కార్యక్రమం క్రింద సోవియట్ యూనియన్ కుపంపిన భారత ప్రతినిధి వర్గంలో శ్రీమూర్తి సభ్యుడు

రిష్యాలో విద్యాలోధనకు ఉన్న సౌకర్యాలను వివరిస్తూ అక్కడ పాఠశాలలన్నిటిని ప్రభుత్వమే నిర్వహిస్తుందనీ బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాలలు లేవని ఆయన చెప్పారు

విద్యార్థులలో సగంమంది బాలికలు ఉన్నారు. విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యాసంస్థలలో సాయం తరగతులను నిర్వహిస్తారు. కార్మికులకు తగిన శిక్షణ కలిగించడమే కాక వారి పురోభివృద్ధికి కూడా సహాయం చేస్తాయి ఈ తరగతులలో చేరడానికి వయోపరిమితి లేదని పేర్కొంటూ అభిరుచి ఉన్న ప్రతి ఒక్కరూ యిందులో చేరవచ్చునని అన్నారు శ్రీమూర్తి.

ఉన్నత విద్య అభ్యసించడానికి ఫ్యాక్టరీ కార్మికులను ప్రోత్సహిస్తారని అట్టివారికి ఎక్కువ డబ్బు ముట్టచెబుతారని ఆయన చెప్పారు. 1960వ సంవత్సరంలో 1 17 000 మంది ఇంజనీరింగు పట్టభద్రులు ఉత్తర్ణులైనట్లు ఆయన పేర్కొన్నారు

డి. యస్. పి. బంధువునని చెప్పి మోసాలు

నిజామాబాదులో ఒకని అరస్టు

నిజామాబాదు, మే 16

పోలీసు కానిస్టేబుల్స్‌కు, సిబ్బందికి ప్రమోషన్లు యిప్పిస్తానని వాగ్దానాలు చేసిన ఈశ్వరరెడ్డి అను నొక వ్యక్తిని నిజామాబాదు సిఐడి ఇన్‌స్పెక్టరు అరెస్టు చేశారు. ఇతను చిత్తూరు నివాసి. నిజామాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వెంకట రత్నారెడ్డి తనకు బంధువనీ అతనికి సిఫారసుచేసి ప్రమోషన్లు యిప్పిస్తానని యితరపనులు చేయిస్తానని యిక్కడ కొందరు కానిస్టేబిల్స్‌ను పోలీసు శాఖలో పనిచేస్తున్న ఇతర సిబ్బందిని మోసం చేసి బుట్టలో వేసుకొన్నాడు.

ఈ విషయం తెలియగానే పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ యీశ్వరరెడ్డిని అరస్టుచేసి కోర్టులో అప్పజెప్పగా కోర్టువారు అతని నుండి ఒక లిఖిత పూర్వక పూచీని, 50 రూపాయలుసగదు ధరావతును తీసుకొని విడుదల చేశారు (స్వ వి)

కరీంనగరులో పారిశ్రామిక వాడ నిర్మాణం

త్వరలో ప్రారంభమవ నున్నట్లు

లఘు పరిశ్రమల మంత్రి వెల్లడి

హైద్రాబాదు, మే 16

కరీంనగరులో 20 లక్షల వ్యయంతో నిర్మించ బడనున్న పారిశ్రామిక వాడ నిర్మాణకార్యక్రమం త్వరలో ప్రారంభమవనున్నదని రాష్ట్ర లఘు మధ్యతరగతి పరిశ్రమ శాఖామంత్రి డాక్టర్ యమ్ ఎన్. లక్ష్మీనరసయ్య విలేఖరులకు తెలియ జేశారు. ఇందుకై స్థలం కూడా అప్పుడే సాధించ బడిందని మంత్రి తెలిపారు.

ఈ వాడలో 16 విభాగాలలో యిదివరకే 15 ప్రత్యేకించ బడినాయని అక్కడ వెలకొల్పబడనున్న కొన్ని పరిశ్రమలలో స్టెయిన్ లెస్ స్టీల్ ఇత్తడి సైకిల్ విభాగాలు మొదలగునవి ముఖ్యమైనవని కూడా మంత్రి తెలియజేశారు.

నిజామాబాద్ పారిశ్రామిక క్షేత్రానికి కూడా స్థలం ప్రత్యేకించబడింది. 22 పారిశ్రామికవిభాగాలుఉండేఈవాడలో కార్యక్రమం కూడా త్వరలో ప్రారంభమవుతున్నది.

లంబాడి దొంగలముఠా అరెస్టు

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు మే 16

చిన్న కొడప్‌గల్ గ్రామములో ఫకీరా నాయక్ మరియు ఆరు యిండ్లలో పెద్ద యెత్తున ఒక్కరాత్రే దొంగతనాలు చేసి గ్రామస్థులను కొట్టి పరారైన బీదరు జిల్లాకు చెందిన ఒక దొంగల ముఠాను హైద్రాబాదు క్రైం బ్రాంచివారు పట్టుకొన్నారు యీ ముఠాకు చెందిన రూపాలా మరి నల్లరు దొంగలను పట్టుకోగా వారివద్ద దొంగలించిన సామానులు కొంతభాగం దొరికినవి శామాలా రెడ్డి మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా ఈ దొంగలను జైలు రిమాండు చేయుటకు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఆజ్ఞాపించారు.

"ఆకాశవాణి"

శుక్రవారం

18-5-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము (విజయవాడ నుండి రిలే) 7-30 పి ఎస్. లక్ష్మీ గోటు వాద్యం 8-00 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థాని సంగీత శిక్షణ. 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 శ్రీ సంసార్ (హిందీ) 1-30 రవిశంకర్, సితార్ 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వరె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వరె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటి శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీవధ్ (ఉర్దూ) 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 కోటిగుండెల పిలుపు 9-45 గజరా 10-15 బి బి. శ్రీ ఖండే: ఖయాల్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వరె 7-45 ప్రసారసమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వరె 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైదరాబాదు ఎ వరె 1-00 గానసుధ 1-30 హైదరాబాదు ఎ వరె 2-00 పి. ఎస్ లక్ష్మి: గోటువాద్యం 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వరె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 పుష్పగుచ్ఛము. 9-30 హైదరాబాదు ఎ వరె 9-45 రాగం, తానం, పల్లవి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

337.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత 6-35 భక్తిరంజని: (హైదరాబాదు నుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీమార్గము 7-30 హైదరాబాదు వరె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 కె. అశ్వాజీరావు వీణ 1-30 గోష్ఠిగానం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 వయొలిన్ పై రాగ ప్రసారం 9-30 నాటిక (హైదరాబాదు నుండి రిలె) 9-45 కె అశ్వాజీరావు వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

లావోస్ పరిస్థితి చర్చించేందుకైసీటో అత్యవసర సమావేశం

త్వరలో బాంకాక్‌లో జరగవచ్చని థాయ్ విదేశాంగ మంత్రి ప్రకటన

బాంకాక్ మే 16

లావోస్ పరిస్థితిని చర్చించేందుకై ఆగ్నేయాసియా యాకూటమి రాజ్యాల అత్యవసరసమావేశంలో త్వరలోఇక్కడ జరుగుతుందని థాయ్ లాండ్ విదేశాంగ మంత్రి థానట్ ఖోమాన్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలిపారు.

అయితే ఇంకా తేదీ మాత్రం నిర్ణయం కాలేదన్నారు

ప్రస్తుత మానిలా సమావేశంలో పాల్గొంటున్న ఆగ్నేయాసియా రక్షణ కూటమి ప్రధాన కార్యదర్శి సాలేసిన్ లోగడ నిర్ణయించిన తేదీ కంటే ముందుగానే తిరిగి రావచ్చని ఆయన అన్నారు.

నగరంలో వైద్య పరికరాల పరిశుద్ధి కేంద్రం ఏర్పాటు

హైదరాబాదు, మే 16

రాష్ట్రంలోని ఆస్పత్రులకు అవసరమైనప్పుడు సరాఫరా చేయటానికి ఒక కేంద్ర ఆస్పత్రిలో వైద్య శస్త్ర పరికరాలను శుద్ధి పరచి, పదిలంగా ఉంచే సౌకర్యాన్ని ఏర్పాటు చేయటంలో ఆంధ్ర ఆరోగ్య శాఖవారికి తోడ్పడటానికి ఇండియాలో అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ ఒక అమెరికన్ ఉద్యోగిని కేటాయించినది.

ఆమె పేరు మిసెస్ జోయెల్ ఎల్. విషప్ నర్సు విద్యా సలహాదారిణిగా అయిదేళ్ళకు పైగా అనుభవం గల మిసెస్ విషప్ కేరళ, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలకు కూడా సలహాదారిణిగా ఉండగలదనుకొంటున్నారు.

మిసెస్ విషప్ రాకపూర్వం ఇండియాలో చాల కొద్ది ఆస్పత్రుల్లో ఆ పరికరాలన్నింటిని ఒకేచోట పరిశుభ్రి (స్టెరల్) పరచి ఉంచే పద్ధతి ఉండేది. ఆస్పత్రిలో ప్రతిశాఖ వారు తమ పరికరాలను తామే పరిశుభ్రం చేసుకొనేవారు. వైద్యం, శస్త్రచికిత్స త్వరితంగాను, శ్రద్ధగానూజరిగేలాగా అభివృద్ధి చేయాలని భారతప్రభుత్వం ఈ పద్ధతిని అనుసరించదలచింది.

తత్ఫలితంగా, భారతదేశంలోని పెద్ద ఆస్పత్రులలో ఒకటైన న్యూఢిల్లీ సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలో కేంద్రీకృత పరికరాల శుద్ధి పద్ధతిని ప్రవేశపెట్టేటందుకు అమెరికా ప్రభుత్వ సాంకేతిక సహాయశాఖ మిసెస్ విషప్‌ను సహాయంగా పంపించింది.

సఫ్దర్ జంగ్ ఆస్పత్రిలో సిరంజీలు, సూదులు, కత్తెర్లు, లాన్ పెట్లు వగైరా సర్జికల్ పరికరాలను చేల సంఖ్యలో శుద్ధిచేసి భద్రపరుస్తుంటారు.

సఫ్దర్ జంగ్‌లో పరికరాల శుద్ధి ఏర్పాటును చక్కబరచటంతోపాటు మిసెస్ విషప్ మరికొన్ని ఆస్పత్రుల్లో అలాంటి పరికరాల శుద్ధి పద్ధతులు ప్రవేశపెట్టేటందుకు వీలుగా కొందరు నర్సులకు శిక్షణ కూడా ఇస్తున్న ఇలాంటి శిక్షణపొందిన మిసెస్ పథక్ బొంబాయిలోని మహాత్మా గాంధీ స్మారక ఆస్పత్రిలో పరిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నది

సఫ్దర్ జంగ్‌లో మిసెస్ విషప్ కృషి కొద్ది రోజుల్లోనే మంచిపేరు పొందింది. తత్ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాల వారు తమ రాష్ట్రాలలోఆధిధమైన పరికరశుద్ధి కేంద్రాలు చేయటంలో సలహాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నారు

స్

'ఆజాద్ కాశ్మీర్'లో 6 వేల మైళ్ళ మేర చైనాకే చెందినదట

రావల్పిండి, మే 15

ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో 4000 చదరపు మైళ్ళు లేక 6000 చదరపు మైళ్ళ భూభాగంపై తనకు హక్కు ఉన్నదనే చైనా వాదాన్ని పాక్ ప్రభుత్వ పత్రిక "జమ్రురియత్" ఒక వ్యాసంలో ధృవీకరించింది.

1954 లో చైనా వంచి పెట్టిన మ్యాపులలో కిలిక్, కుంజెరన్, మింటాకా, మిసార్ ప్రాంతాలు చైనాలోని అంతర్భాగాలుగా చిత్రించబడినవి పాకిస్తాన్ మ్యాపులలో. ఈ కనుమలు అనిష్ట ప్రాంతాల క్రింద ఉన్నట్టుగా చిత్రించ బడినవి.

వివిధరాజ్యాలమధ్య 'సెంటో' స్థానం

లండన్, మే 15

సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ (సెంటో పి ఇ ఎన్ టి ఒ) యొక్క అవశ్యకతను గూర్చి అంకారాలోని సెంటో సభ్యులందిలోని ఇరానియన్ ప్రతినిధుడు కొలొనెల్ మన్‌సూర్ నెగబాని యిక్కడ యిటీవల జరిగిన సెంటో సమావేశంలో తాను మాట్లాడుతూ యిక్కన్నుంచి వెళ్ళిపోయేలోపల ఉద్ఘాటించాడు. సెంటో యితర రాజ్యాలను అన్యాయంగా ఆక్రమణ చేసుకోవాలనే ఉద్దేశంతో యేర్పడ్డ సంస్థయని సోవియట్ వాళ్ళు చేసిన నేరారోపణకు సమాధాన మిస్తూ ఆలెంత మాత్రం సత్యం కాదన్నాడతను "ఈ యుగంలో ఏ రాజ్యమూ తనంతట తాను నిలవబడగలిగే స్థితిలోలేదు. మన స్నేహితుల అనుభవాలను గూర్చి మనం నేర్చుకోవాలి. ద్వితీయ ప్రపంచ సంగ్రామం జరిగిన తరువాత సామ్యవాదం పక్క నిజస్వరూపం చూడడం సాధ్యమయింది. అది అతి త్వరితగతిన బర్మాలో వ్యాప్తిచెందింది అందువల్ల "సెటో" యేర్పడ్డది. రష్యా వాళ్ళ ఆధీనంలో దాదాపు శతాబ్దంపాటు టర్కీ ఉంటూ పోరాడుతూ వచ్చింది. మన అనుభవం వల్ల కూడా మనం కొంత తెలుసుకున్నాం" అన్నాడు కొలొనెల్ నెగబాని. రష్యాతో ఇరాన్ మూడు ప్రధాన సంగ్రామాలు జరిపింది మొదటి యుద్ధంలో ఇరాన్‌ను కోల్పోవడం జరిగింది. మళ్ళీ ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాల్లో యిరాన్ రష్యాతో యుద్ధంచేసింది పాకిస్థాన్ యింకా యిలాటి బెదరింపు అమ చూడలేదు గాని తన పొరుగు దేశాల అనుభవాన్ని చూచి తెలుసుకోగలుగుతుంది. రక్షణ తప్పకుండా ఉండేట్లు చూచుకోవల్సిన అవసరం యేర్పడింది. రెండవ ప్రపంచయుద్ధంలో ఇరాన్ తటస్థంగానే ఉండింది. కాని కొన్ని వందలమంది జర్మనీ సాంకేతిక నిపుణులక్కడ ఉద్యోగాల్లో ఉన్నారనే మిషమీద రష్యా ఆదేశంలో కొంత భాగాన్ని ఆక్రమించుకున్నది అమెరికా సంయుక్తరాష్ట్రాలు, బ్రిటన్, రష్యాల మధ్య జరిగిన ఒడంబడిక ఉన్నప్పటికీ రష్యా సేవలుదేశంలో ఉండిపోయాయి సమితిద్వారా. ఇరాన్ సొంతప్రయత్నాలవల్ల రష్యా తన సేనల్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది, సైన్యాలక్కడినుంచి తరలించినా ఆజెర్బైజాన్, కుర్దిస్తాన్‌లలో కృత్రిమ ప్రభుత్వాలను వదలిపెట్టి వెళ్ళింది. తరవాత ఇరాన్ సేన వాటిని తరిమివేయాల్సి వచ్చిందని నెగబాని అన్నాడు. రష్యా వల్ల ఇరాన్‌కు యేమైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందా అని ప్రశ్నిస్తే ఆయన సమాధానంచెబుతూ రష్యా జారితంతుల్లో మార్పులు కనిపిస్తున్నప్పటికీ ఆ ప్రమాదం లేకపోలేదని అన్నాడాయన.

సెంటో ఆత్మరక్షణార్థం యేర్పడ్డ సంస్థ అయినప్పటికీ లండన్ సమావేశంలో యీ సంస్థ ఆర్థికరంగం గూర్చి చర్చలు కొనసాగించి దానికి ప్రాధాన్యతయిచ్చిందని కొలొనెల్ నెగబాని అన్నాడు. ఆర్థిక కలయికకు ఉదాహరణమిస్తూ అంకారా టెహెరాన్ కరాచీల వార్తాసౌకర్యాల ప్రాజెక్టును(యిస్లాం ఆను కలిపేటువంటిది) గూర్చి చెప్పాడు ఏ ప్రాజెక్టయిన వ్యక్తిగత ప్రభుత్వాలే యేర్పాటుచేసుకోవాలని ఆయా ప్రభుత్వాల ప్రణాళికలనుబట్టి సెంటోసహాయం, అంటే దీర్ఘకాలిక స్వల్పవడ్డీల ఋణాలు యివ్వడంవంటివి ఆధారపడి ఉంటుందని అన్నాడాయన (నఫెస్)

నవీపేట సమితి స్థాయీ సంఘాల సమావేశం

నిజామాబాదు మే 16

నవీపేట పంచాయతీ సమితి మొదటి మూడు స్థాయీసంఘాల సమావేశాలు ఈ నెల 7వ తేదీన శ్రీ మాని కేశ్వరరావు దేశ్‌పాండే అధ్యక్షతన జరిగినది. జూన్ నెలనుండి ఎఱువుల సబ్సిడీ వౌచర్లను జారీచేయుటకు ఏ రకపు తయ్యారుచేసే కేంద్రాన్ని నెలకొల్పాలనే తీర్మానాలు మోదించారు. (స్వ.వి.)

రైలు ప్రయాణీకులపై దుండగుల ముట్టడి

కలకత్తా మే 16

బలమైన ఇనుప కడ్డీలతో, జాకులతో సాయుధులైన నలుగురు వ్యక్తులు కూచ్ బీహార్ జిల్లాలో వున్న దిన్‌హాతా, వల్ మారి స్టేషన్‌ల మధ్య నడుస్తున్న నెం 201 ప్యాసింజర్ రైలు బండి పెట్టెలో ఎక్కి ఒక రైల్వే గుమాస్తాతోసహా నలుగురి ప్రయాణీకుల్ని గాయపర్చినట్లు ఇక్కడి పోలీస్ కార్యాలయానికి చేరిన వార్తమ బట్టి తెలుస్తోంది

ఈ దుండగులు రైల్వే గుమాస్తా జేబులోవున్న రు. 108 పర్సునూ మిగతా వారికి చెందిన వస్తువుల్ని లాక్కున్నారు. అలారం గొలుసును లాగి బండిలోనుంచి దూకి వాళ్లు దౌడు తీశారు

బండిలో జాతీయుల కేకలు విని ఇతర ప్రయాణీకులు దుండగుల వెంటబడి పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు

తుతగాత్రులలో ముగ్గురు కూచ్ బీహార్ లోని ఆస్పత్రికి చికిత్సకోసం పంపబడ్డారు. (పి టి ఐ)

శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక సభ

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి మే 16

కృష్ణారావుపేట ఇన్నిసుపేట యువజనసంఘాలఆధ్వర్యాన నిన్నటి రోజున పురపాలక ఉపాధ్యక్షులు శ్రీ జి ఎస్ బాలాజీదాస్ అధ్యక్షతన ఆంధ్రవీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారక సభ జరిగింది.

శ్రీ గాదిరాజు వెంకట్రామరాజు స్వాగతం చెప్పారు సభను ప్రారంభిస్తు శ్రీ మారిశెట్టి నాగేశ్వరరావు గత చరిత్రను స్వాతంత్ర పోరాటం వివిధ రంగాలలో నడిపించిన మహావీరులను గత స్మరించడం ప్రస్తుత యువజనుల విధ్యుక్త ధర్మమేగాక్రవారి చరిత్రమననం ఆదర్శ ప్రాయం అన్నారు.

ఏరాజకీయ పక్ష ఆధారమూ లేకుండా ఒంటరిగా అడవీ ప్రాంత అనాగరిక ప్రజల ఉత్తేజపరిచి సమైక్యత సాధించి బ్రిటిషు సింహంజాలు పట్టలాగి మహాపోరాటం సాగించిన మహాయోధ మహారథి శ్రీ అల్లూరి సీతారాజు అన్నారు. శ్రీ జి ఎస్. బాలాజీదాసు వారు ఏ ఆశయ సిద్ధికొరకు ఏఅనాగరిక అటవీ ప్రాంత ప్రజలదైనందిన జీవిత పోరాటం సాగించారో అట్టి పరిస్థితు లూ అట్టి అధికార్లూ యింకా అక్కడక్కడ ఆ ప్రాంతాలలో వున్నారన్నారు

మున్సిపల్ కాలనికి సీతారామరాజుగారి పేరు పెట్టాలని వారి స్మారకచిహ్నం రాజమండ్రిలో ఒకటి నెలకొల్పాలని ఒక వతన మందిరం ఏర్పరచాలనీ తీర్మానించారు.

శ్రీయుతులు కొండవల్లి భాస్కరరావు ప్రభాకర చౌదరి, పలూరి సూర్యరావు, పడాల రామారావు కూడ ప్రసంగించారు శ్రీ కోట్టాపు లక్ష్మణస్వామి వందన అర్పించారు

నిజామాబాదులో కలెక్టర్ల ప్రాంతీయ సమావేశం

నిజామాబాదు మే 16

నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, మెదక్ జిల్లాల కలెక్టర్ల, ఆ జిల్లాకు సూపరింటెండెంట్లు ప్రాంతీయ సమావేశం 17 వ తేదిన అచ్చంపేట డాక్ బంగ్లాలో జరుగుతుంది ఈ సమావేశంలో ఆ జిల్లాకు, సివిల్ సప్లయి బకాయిల వసూళ్ళు యితర విషయాల గురించి చర్చిస్తారు రిపోర్టు మెంబరు కూడా పై సమావేశంలో పాల్గొని గలరు (స్వ. వి)

ఉజ్బెకిస్తాన్‌లో భూసారాభివృద్ధి కృషి

తాష్కెంట్ మే 16

ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో యునెస్కో, తరపున భూసారాభివృద్ధి విషయంలో కీడబాగా తరగతులు నడుపబడుతున్నాయి. ఐక్యరాజ్యసమితి రిపబ్లిక్, లెబనాన్, టర్కీ, టునీసియా, ఇరాన్, భారత దేశం. ఇజ్రాయిల్ సిరియా మొదలైన దేశాల ప్రతినిధులు యిక్కడ శిక్షణను పొందుతున్నారు.

అణుశక్తితో నడిచే కార్లు

మ్యూనిచ్, మే 15

నేడు నౌకాయానానికి పరమాణుశక్తిని వినియోగించడం, విమాన యానానికి పరికొత్త పద్ధతులు కనిపెట్టడంలో విజ్ఞానులు నిమగ్నులై యున్నారు వీటితోపాటు క్రొత్త రకం మోటారు కారును రూపొందించడానికి కూడ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ మోటారు కారు ఇది పరకటి వాటికంటే తేలికగా ఉండటమేగాక ఎక్కువ దక్షతతో పనిచేస్తుంది. చౌక కూడాను

యూనైటెడ్ డబల్ యు న్యూక్లియర్ కిన్నికల్ యూనివర్సిటీకి చెందిన ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న ప్రముఖ ఇంజనీరు. ఈయన ఒక విజ్ఞాన మాస పత్రికలో క్రొత్త రకంమోటారు కారునుగూర్చివ్రాసారు. మామూలు అంతర్దహనయంత్రాలు ఉష్ణతామార్పిడి ఎల్లపనిచేస్తాయి ఇకఇప్పటికంటెఎక్కువ దక్షతతో పని చేయించడానికి వీలులేదు. ఈ ఇంజనులో ఎక్కువ ఒత్తిడు పొందడానికి వీలుండడం వల్ల పని చేయించడం చౌక కూడాను. ఈ ఇంజను పని చేయించడానికి ఎక్కువ ఆక్సిజన్ కావాలి అంటే ఎక్కువ గాలి పట్టేటట్టుగా పెద్దదిగా ఉండాలి

ఇంజనులు మరింత దక్షతతో పని చేయడానికి గాను మోటారు ఇంజన్లకు బదులుగ టర్బైన్లను సూచించారు. టర్బైన్లలో సకతిమూ జ్వలన మందిరములో దహనం జరుగుతూనే ఉండాలి దహనం జరగాలంటే ఎప్పటికప్పుడూ గాలిని అందిస్తూ ఉండాలి ఒత్తిడు తక్కువ గావున ఇంధనం ఎక్కువ కావాలి. అయినా టర్బైన్లలో శక్తి ఉత్పత్తిఎక్కువయే దక్షత కూడ ఎక్కువయే మోటారు కార్లకు టర్బైన్లు అమరుస్తే పెద్ద పెద్ద ఇంధనపు టాంకులు దానికి బిగించాలి ఈ కారణాలవల్ల మోటారు కార్లకు టర్బైన్లు వాడకం ఆర్థికంగా కుదరదు అయితే టర్బైన్ల వాడకం పిస్టను ఇంజన్ల బదులుగా నౌకల్లోను, విమానాల్లోను విరివిగా సాగింది.

ఇప్పుడు పిస్టను ఇంజనులో నున్న విశిష్ట గుణాల్ని టర్బైను ఇంజనులో నున్న విశిష్ట గుణాలలో మేళవించి ఒక క్రొత్త రకం ఇంజనును రూపొందించారు బవేరియా ఇంజనీరు విన్కెలు ఈ నూతనమైన ఇంజనును రూపొందించారు. ఈ విన్కెలు ఇంజను కూడ ఇంకా వాడకం లోనికి రాలేదు కాని జర్మనీలో 'ఎన్. ఎస్. యు' అను మోటారు సంస్థలో పనిచేస్తున్న పై జెప్పిన విన్కెలు.

మరొక ఫ్రాన్సెకలసి సరికొత్త రిబాల్వింగ్ పిస్టన్ ఇంజన్ అను దానిని రూపొందించారు. దీనిని శాంతిత్తున తయారుచేయడానికి ప్రయత్నాలుసాగుతున్నాయి. ప్రపంచ విఖ్యాతిచెందిన డెయిమ్లర్-బెన్జ్ మెర్సిడెజ్ అమెరికాలోని కర్టిస్ రైట్ కార్పొరేషన్ జపానులోని టోయో కాగ్యో జాన్‌యామర్ డిసెలు సంస్థ, బ్రిటన్ లోని పెర్కిన్సుసంస్థ ఈ రిబాల్వింగ్ పిస్టన్ ఇంజను తయారుచేయడంలో పాల్గొంటున్నాయి. జర్మనీలోని ఎన్. ఎస్. యు. సంస్థ విన్కెలు ఇంజన్‌తో కార్లను తయారుచేయడానికి పూనుకుంది.

ఈ లోపున జాన్‌లోని ఇంజనీరు క్వాట్జ్ మరొక సరికొత్త ఇంజనును రూపొందించినట్లు ప్రకటించారు. ఇది రిబాల్వింగ్ పిస్టను ఇంజను కంటె కూడ విశిష్టమైంది. దీనిపేరు 'డబుల్ పేస్ ఇంజను.' విన్కెలు ఇంజను కంటె చిన్నది. వది అంగుళాల పొడువు, వది అంగుళాల వెడల్పు గలిగి బోల్టులు, నట్టులతో మొత్తం ఇరవై రెండు విడి భాగములు మాత్రమే ఇందులో ఉంటాయి. ఒత్తిడు దెబ్బలు కూడ పెద్దవి కావు అయిన పనితనం ఎక్కువ క్వాట్జ్ ఇంజను ఐదు వందలు ఘ. సెం, సమెనా ఏశ్వశక్తి ఐదు హెచ్. పి. నిస్తుంది. ఇది పని చేసే విధానం కూడ సులభం ఇందు పిస్టనుకు బదులుగా రెండు పక్రాలుగల సాధనం ఒకటి ఉంటుంది. భిన్న వేగాలతో ఈ ద్విపత్రం రెండు ఇరుసులపై పనిచేస్తుంది. ఇలా పని చేయడంవల్ల ఒత్తిడు దెబ్బలు పుడతాయి. ప్రధానమైన ఇరుసుకు పనిని అందచేయడం జరుగుతుంది ఏ అవస్థలోనూ ఆగిపోవడం అంటూ ఏమీలేదు. నిమిషానికి 60సారులు తిరిగితేచాలు కారును నడిపించ వచ్చును. ఈ క్వార్టజ్ ఇంజను ఉపయోగించి భవిష్యత్తులోని కారులో క్వార్టజ్ ఇంజనునుగాని. విన్కెలు ఇంజనుమగాని ఉపయోగిస్తాను వీటిలో గేరులుండవు పైగా తేలిక చౌకగాపనిచేసే అధికమైన పనితనాన్ని ఇస్తాయి. క్రొత్తరకం మోటారు ఇంజన్లు రూపొందించడంలో కొంతమంది అవస్థలుపడుతూంటే మరికొంతమంది పరమాణుశక్తి నుపయోగించే యంత్రనిర్మాణంలో నిమగ్నులై పని చేస్తున్నారు

యుద్ధవిరమణ తర్వాత ఆల్జీరియాలో వెయ్యి మంది ముస్లింల వధ

ఆల్జీర్స్, మే 16

ఆల్జీరియాలో యుద్ధవిరమణ జరిగినప్పటి నుంచి శ్వేతజాతి రహస్య సైనిక సంస్థ జరిపిన దాడులలో దేశం మొత్తం మీద యింతవరకు వెయ్యి మందికిపైగా ముస్లింలు మరణించినట్టు అనధికార అంచనా ద్వారా నిన్న యిక్కడ తెలియవచ్చింది.

"సమస్యపరిష్కారానికి సేనల తరలింపు దోహదకారి కాదు"

కెన్నెడీ నిర్ణయంపై డోబ్రనిన్ వ్యాఖ్య

వాషింగ్టన్ మే 16

రష్యా ప్రధాని కృశ్చేవ్ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ గత సంవత్సరం జూన్ నెలలో వియన్నావద్ద సమావేశమై లావోస్‌పై కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అమలు పరచవలసి అవసరం ఉన్నదని రష్యా విశ్వసిస్తున్నట్టు సోవియట్ రాయబారి డోబ్రనిన్‌నిన్న ఇక్కడ తెలిపారు

అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌తో అరగంట జరిపిన సమావేశానంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ డోబ్రనిన్ పై విధంగా అన్నారు.

లావోస్‌కు తటస్థ స్వాతంత్ర్య రాజ్యంగా రూపొందించే అవసరాన్ని ఉభయ ప్రభుత్వాల అధినేతలు వియన్నా సమావేశంలో అంగీకరించారు.

థాయ్‌లాండ్‌కు అమెరికా నౌకాదళాన్ని పంపాలని కెన్నెడీ చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానించమనికోరగా దళాలను తరలించడం సమస్యా పరిష్కారానికి సామాన్యంగా దోహదకారి కాదు"ని డోబ్రనిన్ అన్నారు.

రస్క్, హారియన్‌లతో ఆయన జరిపిన సంప్రదింపులపై వివరాలను ఇవ్వడానికి ఆయన నిరాకరించారు. లావోస్ యుద్ధ విరమణపై రష్యా తన వలుకు బడిని వినియోగిస్తుందా అని అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మివ్వలేదు. (పి.టి.ఐ.)

నిజామాబాదు పట్టణంలో "దొంగల వారం"

(ఆంధ్రభూమి విలేఖరి)

నిజామాబాదు మే 16

నిజామాబాదు పట్టణంలో గతవారం చాలా దొంగతనాలు జరిగినవి. మొదటి తేదీ రాత్రి సంతాజారి మందిర్ పూజారి యింటిలో దొంగలు వడివెయ్యి రూపాయలు నగదు విలువైన బట్టలు తీసుకెళ్ళారు. 5వ తేదీ ఉదయం డాక్టర్ ముదేదారు, టప్పాఖానానుండి వస్తుండగా వారి జేబులోని 11 వందల రూపాయిలను యెవరో కాజేశారు 6వ తేదీ రాత్రి నుజకీగార్ అవకాఫ్ శ్రీ దేశాయి యింటిలో జరిగిన దొంగతనములో 200 రూపాయలు అపహరించబడ్డాయి. సైకిల్ స్టోరు మేనేజరు శ్రీ దేశముఖ్ యింటిలోగూడా 250 రూపాయిల విలువగల సామాను దొంగిలించబడింది.

"బెర్లిన్ ప్రతిపత్తిలో మార్పు తగదు"

ప్రెసిడెంట్ డీగాల్ ప్రకటన

పారిస్, మే 16

ప్రస్తుత బెర్లిన్ పరిస్థితిని పాశ్చాత్య రాజ్యాలు ఎలాంటి మార్పు లేకుండాకొనసాగించితీరుతాయని ప్రెసిడెంట్ ఛార్లెస్ డీగాల్ నేడు ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో నొక్కి చెప్పారు బెర్లిన్‌ను గురించి రష్యా అంతర్గత భావాల్ని అమెరికా దర్యాప్తు చెయ్యదల్చుకుంటే అందుకు ఫ్రాన్స్ అభ్యంతరం పెట్టబోదని చెప్పు ఆయన ఇలా అన్నారు: "స్థిరపడిన యథార్థాల్ని తిరగదోడటానికి మటుకు ఇది సమయం కాదు. బెర్లిన్ పరిస్థితి జాబుగు దేశాల మధ్య జరిగిన ఒడంబడికే ఆధారంగా ఉంది. అది మారటానికి వీల్లేదు."

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో జర్మనీ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరిం చ్యయత్నించటం వృథా అని ఆయన గట్టిగా ఉద్ఘాటించారు. పాశ్చాత్య దేశాలు జర్మనీ సమస్యను తేల్చి వెయ్యాలని రష్యన్‌లు పట్టుబడ్డారు. బెర్లిన్‌లోని క్లిష్ట పరిస్థితిని వారిందుకే ఉపయోగిస్తున్నారు ఈనాటి వాతావరణంలో సత్ఫలితాలు కలగటం మా దృష్టిలో చాలా సందేహాస్పదం" అని శ్రీ డీగాల్ స్పష్టం చేశారు (ఎ. పి)

'లావోస్ సంక్షోభానికి మితవాద ప్రభుత్వానిదే బాధ్యత'

కెనడా విదేశ వ్యవహారాల మంత్రి ఆరోపణ

టొరంటో, మే 16

లావోస్‌లో ప్రస్తుత సంక్షోభానికి మితవాద పక్ష ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని కెనడా విదేశ వ్యవహారాల మంత్రి పియర్సీ క్రీస్ నిన్న ఇక్కడ ఆరోపించారు

అదనపు దళాలపై చేసే అభ్యర్థనను ఇటుపై కెనడా త్రోసివేస్తుందని ఆయన అన్నారు.

శ్రీ వరదా వెంకటరత్నానికి ఘన స్వాగతం

(ఆంధ్రభూమి విలేఖరి)

రాజమండ్రి, మే 16

"రామెర్ల రామారావు చిత్రశాల"ను 40 సంలుగా సమర్థవంతంగా నిర్వహించి అభివృద్ధికి తెచ్చిన కళోపాసకుడు శ్రీ వరదా వెంకటరత్నానికి 18 వ తేదిన సాయంత్రం రామారావు చిత్రకళాశాల ఆవరణలో శ్రీ అవసరాల రామారావు అధ్యక్షతన పౌరసభలో ఘన సన్మానం జరుపబడినది

సన్మాన సంఘాధ్యక్షుడు శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు సభాసదులకు స్వాగతం చెబుతూ వృద్ధులై అస్వస్థులై వున్న ప్రముఖ చిత్రకళా వేత్త శ్రీ వెంకటరత్నంను సముచితంగా సత్కరించుటకు తమ సంఘం ఆరు నెలల క్రిందట యేర్పడిందన్నారు.

సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ వాడేపు బాపిరాజు తమ సంఘం స్వల్ప ఖర్చుతో రు. 2500 నిధివసూలు చేసిందని చెప్పారు.

ఆచార్య దామెర్ల వెంకటరావు గత 50ఏళ్ళనాటనసోదరుడు స్వర్గీయదామర్ల రామారావుతో కలసి శ్రీ వరదావెంకటరత్నం చిన్నప్పటినుంచి చేసిన చిత్రలేఖన కళారాధన గురించి వివరిస్తు శ్రీ వరదా మూర్తిభవించిన కళాతపస్వి అన్నారు శ్రీ వెంకట రత్నంతో తమ సాన్నిహిత్య త్వస్మృతులనేన్నో వివరించారు.

శ్రీ కోసూరి వెంకటరత్నం (రత్నం పెన్సు) తమకు వరదా వారికీ వసతినం నుంచి గల బాంధవ్యం సాన్నిహిత్యం వివరిస్తూ శ్రీ వెంకటరత్నం గారి కుటుంబమువారు తరతరాలుగా విజయనగర్ ఆస్థానకళ్పులని వెల్లడించారు

ఆర్టిస్టు శ్రీ అద్దంకి శ్రీకేశ్వరరావు సహజమైన చిత్రకళా పాండిత్యం శ్రీ వెంకటరత్నంలో వున్నదనీ,ఆయన తన పేరు నలుమూలల ప్రచారమవాలనే ఆసక్తితో ఎప్పుడూ ఏ చిత్రం రచించలేదనీ కళకోసమే ఆయన ఏ పనైనా చేసేవారనీ, ప్రచారానికి దూరంగా ఎప్పుడూ వెనుకనుండే కార్యనిర్వహణ జరిపేవారనీ, అత్యుత్తమ తరగతి కళాకారుడుప్రతిభాశాలి అనీప్రశంసించారు

శ్రీ బంగారు వెంకట నరసింహారావు (కాకినాడ) పాశ్చాత్య దేశాల దర్శించి చిత్రలేఖనతత్వంనేర్చిన కళోపాసకుడు ప్రసంగిస్తూ శ్రీ వరదావారి చిత్రరచనల పోలికలు యీజిప్టులో కూడా చూడగలిగామన్నారు. అనేకజాతీయ తర్జాతీయ చిత్రరచన ప్రదర్శనలలో ఎన్నికగన్నవి శ్రీ వరదావారి నమోదలన్నారు.

శ్రీ అవసరాలరామారావు వరదా వారి రచన "శివపార్వతి" జీవముట్టి పడుతూ ఎంతో ప్రశంసనీయంగా వున్నదన్నారు ఆచార్య విస్సా అప్పారావు శ్రీమతి బంగారు కరుణారావు కూడా స్వయంగా హాజరుకాలేనందుకు తెలుపుతూశుభాశీస్సుల నంపారు.

శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు సన్మాన సంఘం తరపున పట్టుదోహతులు నిధి శ్రీ వరదా వెంకటరత్నానికి బహూకరించారు.

శ్రీ వరదా వెంకటరత్నం అస్వస్థతవల్ల తమ ప్రత్యుత్తరం మరొకరిచే చదివించారు. శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు వందన సమర్పించారు.

హెల్సింకీ ఉత్సవాలకు ప్రపంచ యువజనుల సన్నాహాలు

హెల్సింకీ, మే 16

అష్టమ ప్రపంచ యువజనోత్సవాలు హెల్సింకీలో జూలై మాసం చివరిలో ప్రారంభ మవుతాయి. అంతర్జాతీయ యువజనోత్సవాల సన్నాహక సంఘం సభ్యుడు వి. కెపెడీ మాట్లాడుతూ అప్పుడే వంద దేశాలకు చెందిన యువజనులు యీ ఉత్సవాల్లో పాల్గొనటానికి సన్నద్ధ మవుతున్నారని చెప్పారు యూరపియన్ దేశాలనుండే 7,000 మంది యువజనులు ఉత్సవాల్లోపాల్గొనగలరని తెలుస్తున్నది. ఆసియా,ఆఫ్రికా దేశాలనుండి 2,000 మంది యువజనులు పాల్గొంటారు. దక్షిణ అమెరికానుండి 1,500 మంది ఉత్తర అమెరికానుండి 500 మంది మధ్య ప్రాచ్యం. ఆస్ట్రేలియాలనుండి 700-800 మంది కూడా యీ ఉత్సవాల్లో పాల్గొంటారు.

వీరందరికీ సుస్వాగతం యివ్వటానికి ఫిన్లాండ్ యువజనులు చురుకుగాసన్నాహాలు జరుపుతున్నారు.

ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేఖరి)

ఏలూరు మే 16

ఆంధ్రప్రాంత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ సోరి రామశర్మ ముఖ్యమంత్రికి, ఆర్థికమంత్రికి, విద్యామంత్రికి యీ క్రింది విజ్ఞప్తిని పంపినట్టు తెలిపారు:

"సంయుక్త కార్యాచరణ సమితి జనవరి నెలలో ఆంధ్ర ప్రాంతంలోని 30 వేల మంది ఉపాధ్యాయుల సంతకాలతో ఒక విజ్ఞప్తిని పంపుకొన్నది మంత్రుల వద్దకు రాయబారాలు వెళ్ళింది

క్రొత్త మంత్రివర్గం యేర్పడిన తర్వాత మరల యీ విజ్ఞప్తి పంపుకొంటున్నది

కరువు భత్యం విలీనం చేస్తూ యిచ్చిన జి వో. 426 జిల్లాపరిషత్తు పాఠశాలలు మున్సిపలు పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు వర్తింపజేయలేదు దానికి కారణం విచారింపగా ప్లానింగు డెవలెప్ మెంటుశాఖ ద్వారాను మున్సిపలు పరిపాలనశాఖ ద్వారాను ఉత్తర్వులు జారీ కానట్లు తెలిసింది,

విరమణ వయస్సు 57 సంలకు పెంచినట్టు ఆర్థిక శాఖమంత్రి ఏలూరు సభలో ప్రకటించినదానికి ఉపాధ్యాయులు హర్షించారు కాని ఉత్తర్వులు రాకపోవడానికి నిరాశచెందారు పాఠశాలలు మూసివేసి లోగడఉన్న రూల్సు ప్రకారం చాలమంది రిటైర్సు కావలసి వచ్చింది

ఈ పరిస్థితులు ఉపాధ్యాయులలో ఆందోళన తొలిదించి వెంటనే ఉత్తర్వులు పంపాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

శాంతియుతంగా లావోస్ సమస్య పరిష్కారం

ఇప్పటికీ సంభవమని సౌవన్న ఫౌమా నిశ్వాసం

పారిస్, మే 16

లావోస్‌లో తీవ్ర సంఘర్షణలు చెలరేగితే అది మరొక "కొరియా" వలె పరిణమిస్తుందనీ ఆలాంటి పరిస్థితి ఏర్పడదనే తమ ఆశిస్తున్నట్టు లావోస్ తటస్థ నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌమా నిన్న యిక్కడ రేడియో ఇంటర్వ్యూలో సెర్కొన్నారు

థాయ్‌లాండ్‌లో అమెరికన్ సైనికుల సన్నివేశంపై వ్యాఖ్యానిస్తూ అది ముందు జాగ్రత్తపై అమెరికా తీసుకొన్న చర్య అనీ ఆగ్నేయాసియా రక్షణ ఒడంబడికలో థాయ్‌లాండ్ కు సభ్యత్వం ఉన్న విషయం గుర్తుకు చెప్పారు ఆయన అనుకొనని విధంగా సంఘటనలు ఏర్పడడానికి అవకాశం ఉన్నప్పటికీ శాంతియుతంగా పరిష్కారం యిప్పటికీ సాధ్యమనే తను భావిస్తున్నట్లు ప్రిన్స్ సౌవన్న ఫౌమా చెప్పారు.

కొన్ని రాజకీయపదాలు వ్యాయంగా ప్రవర్తించని వడంలో పరిస్థితి క్షీణించడం తథ్యమని ఆయన సెర్కొనారు

అంతర్జాతీయ పర్యవేక్షణ ఏర్పడినప్పటికీ లావోస్ మనుగడకే ప్రమాదం సంభవిస్తుంది కాబట్టి తన దేశభవిష్యత్తును గురించి లావోస్ ప్రజలు శ్రద్ధ వహిస్తారని తాను ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు

జెనీవా సమావేశంలో లావోస్ పై చర్చ జరిగినప్పుడు లావోస్ తటస్థ, స్వతంత్ర రాజ్యంగా రూపొందాలని అగ్ర రాజ్యాలు, తక్కిన వారందరు అంగీకరించాయని ప్రిన్స్ సౌవన్న ఫౌమా సెర్కొన్నారు.

ప్రతిజిల్లా నుంచి ఒక సభ్యుని పోటీ

కౌన్సిల్ ఎన్నికపై

స్వతంత్రపార్టీ కమిటీ నిర్ణయం

గుంటూరు, మే 16

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఎన్నికల కమిటి, శ్రీ వి రామచంద్రారెడ్డి రాని కారణంగా, శ్రీ గౌతు అచ్చన్న అధ్యక్షతన సమావేశ మయింది. వివిధ జిల్లాల నుంచి, ముఖ్యంగా గుంటూరు జిల్లా నుంచి అనేకులు వచ్చారు

ఎలక్షన్ కమిటి సభ్యులయిన శ్రీయుతులు జాగర్లమూడి చంద్రమౌళి, పేర్ని కృష్ణమ్మ హాజరయినారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని లోకల్ అథారిటీల నుంచి ఎనుమాసనా సభకు పోటీ చేయటానికి కమిటీ నిశ్చయించింది. ఒక్కొక్కజిల్లా నుంచి ఒక్కొక్కరే పోటీచేస్తారు. ఆ జిల్లాలోగల స్వతంత్రపార్టీ నాయకులను సంప్రదించి అభ్యర్థులను నియమించటానికి శ్రీ గౌతు అచ్చన్నకు అధికారం మివ్వటం జరిగింది.

తూర్పుగోదావరి జిల్లానుంచి శ్రీ పైడి వెంకటనారాయణను, శాసనసభనుండి ఎనుమసభకు పోటీ చేయటానికి ఎన్నుకోటానికి నిశ్చయింప బడినది.

చిత్తూరు నియోజకవర్గంనుండి పార్లమెంటుకు పోటీ చేస్తున్న శ్రీ ఎస్. జి. రంగా విజయానికై కృషి చేయటానికి జిల్లా సంఘాలన్నీ సూనుకొనవలసినదిగా కోరటమైనది. (స్వ.వి.)

ఎయిడెడ్ స్కూళ్లలో 25శాతం పదవులకు క్రొత్తస్కేళ్లవర్తింపు

ప్రభుత్వ ఉత్తరువుపై కౌన్సిల్ సభ్యుడు శ్రీ రాఘవాచారి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 16

తెలంగాణా ఎయిడెడ్ పాఠశాలల్లో పూర్తి వేతనాల స్కేళ్ళలో ఉన్న ఉద్యోగాలలో 25 శాతాన్ని 1958లో నవరించిన క్రొత్త జీతపు స్కేళ్ళకు మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువు లను జారీచేసింది

తెలంగాణా జీతపు స్కేళ్ళు 154-275, 130-190 84-180 గల ఉద్యోగాలలో పనిచేసేవారిలో 25శాతం

కరీంనగర్‌లో పారిశ్రామిక క్షేత్రం ఏర్పాటు- మంత్రి లక్ష్మీనరసయ్య ప్రకటన

హైదరాబాదు, మే 16

20లక్షల రూపాయల ఖర్చుతో కరీంనగర్‌లో ఒక పారిశ్రామిక క్షేత్రాన్ని నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

లఘువిశ్రమల మంత్రి డాక్టర్ యం లక్ష్మీనరసయ్య నేడు వత్రిశాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయాన్ని తెలుపుతూ ఈ పారిశ్రామిక క్షేత్రయోజనాన్ని ప్రభుత్వం స్వయంగా నిర్వహించగలదని తాను ఈ పారిశ్రామిక క్షేత్రంలో 17 విభాగాలు ఉండగలవని ఇందుకు కావలసిన స్థలాన్ని ప్రభుత్వం సేకరించి 500రూపాయలు డిపాజిట్టు చేయగల పారిశ్రామికులకు కేటాయించగలమని మంత్రి వివరించారు

స్టెయిన్ లెస్ స్టీల్ వైకల్యసామాన్లు తడితర వస్తువులు ఈ పారిశ్రామిక క్షేత్రంలో ఉత్పత్తి చేయగలవని ఆయన అన్నారు రాష్ట్రప్రభుత్వ సహాయంతో 22యూనిట్లుగల ఒక పారిశ్రామిక క్షేత్రాన్ని నిజామాబాద్‌లో నెలకొల్పే అవకాశం ఉన్నదనికూడా మంత్రి అన్నారు (ఎ ఎన్ ఎస్)

అస్సాంలో సహకార సంస్థలు

షిల్లాంగ్. మే 16

వర్తమాన ప్రణాళికా కాలంలో అస్సాం రాష్ట్రంలోని గ్రామీణ జనాభాలో 3/4 వంతులు సహకార పద్ధతుల మీద దాదాపు 1200 ల గ్రామ సంఘాలుగా రూపొందింపబడతాయని ఒక అధికారవార్త. మూడవ పంచవర్ష ప్రణాళిక చివరిసంవత్సరంలో సహకార ఋణాలు అడ్వాన్సులు మొత్తం రు. 80 000 000 లు అవుతుందని అన్నుకుంటున్నారు. స్థానిక నిల్వలను శుద్ధపరిచేందుకుసర్వీసుకోఆపరేటివ్ తోపాటు ధాన్యపు "గోలా"లను కూడా యేర్పాటు చేస్తున్నారు. ఇవేకాక వ్యవసాయ ఉత్పత్తులకు, ఎరువులకు గాను 870 గ్రామీణపాతకర్షుల మేర్పాటు చేస్తారు మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలో సహకారవిభాగంలో ఎనిమిది మియ్యపు మిల్లులు, నూనె మిల్లులు, ఒక జనప మిల్లు నిర్మింపనున్నారు. గ్రామీణ ఋణాలపద్ధతులను సహకార పద్ధతుల రీత్యా పునర్వ్యవస్థీకరించే విషయంలో యెంతవరకు ప్రగతిసాధించారో అనేందుకు నిదర్శనం యిలాఉంది. 1951-52 లో యివ్వబడ్డఋణాల మొత్తం కేవలం రు. 100 000 లయితే 1955-56 లో యిది రు. 3 000 000 లకు పెరిగింది. ఇదే రెండవ ప్రణాళికా కాలంలో సాలుకు నగటున రు. 10,000,000 ల స్థాయి నందుకొన్నది వ్యవసాయ ఋణ సంఘాల సంఖ్య 1952-53 లో 700 లయితే 1959-60 లో 4 612. సభ్యుల సంఖ్య 17 500 నుంచి 200,000 లకు పెరిగింది.ఇంకా సహకారరంగంలో రాష్ట్రం సాధించిన విజయాలు చాలా ఉన్నాయి. (ప్రెస్)

అస్సాంలో సామాజికాభివృద్ధి ఉద్యమం

షిల్లాంగ్ మే 16

వచ్చేవేసవిసమయం లోపల అస్సాంలోని గ్రామీణ జనాభా మొత్తం సామాజికాభివృద్ధి ఉద్యమం క్రిందకి వస్తుందని ఒక అధికారవార్తద్వారా తెలుస్తున్నది రెండవ ప్రణాళికాకాలానికి రాష్ట్రంలో మొత్తం 84 సామాజిక విశాస కేంద్రాలుండేనాయి మొదటి ప్రణాళికాంతానికి ఉన్న డెవలప్ మెంట్ బ్లాకులసంఖ్య 27 ఈ ఉద్యమం ప్రస్తుతం 9 000గ్రామాలకు చాదాపు రాష్ట్ర గ్రామీణ జనాభాలో సగభాగానికి ప్రయోజనకారిగా ఉన్నది. రెండవ ప్రణాళికాంతంవరకు 97 000ల మాండ్ల మేలుజాతి విత్తనాలు 200,000ల మాండ్ల రసాయనిక ఎరువులు పంచిపెట్టబడ్డాయి 65 000ల ప్రదర్శనలు చెయ్యబడ్డాయి 870 000 ఎకరాల భూమి ఈ ఉద్యమంద్వారా నీటి పారుదల క్రిందకి వచ్చింది తెలివితేటలు ఉత్సాహం కల గ్రామస్థులున్న ప్రాంతాల్లో ఈ ఉద్యమం బాగా విజయవంతమైనట్లు తెలుస్తున్నది

ఆంగ్ల భాషలో మూలపదాలు

లండన్ మే 16

ఆంగ్ల భాషలో 13 మూలపదాలున్నాయని నేషనల్ యూనియన్ ఆఫ్ టీచర్సు ప్రచురించిన గ్రంథంలో చెప్పబడుతున్నది నగటున ఒక ఆంగ్లేయుడు చదివే ప్రాసే మాట్లాడే భాషలో అవి నాలుగో వంతు ఉంటాయని ఆ పుస్తకంలో తెలిపారు. ఆ పదాలు ఎ, ఆఫ్, ది అండ్ ఐ ఇన్ దట్, ఇట్, హాజ్ హి ఈజ్ టు అనేవి యీ పుస్తకాన్ని మాంచెస్టర్‌లో విద్యా విషయిక మనస్తత్వ శాస్త్రజ్ఞుడు మిస్టర్ శామ్ నలి, కెల్లెట్ హాల్‌లో ప్రధానోపాధ్యాయుడుగా ఉండే మిస్టర్ డబ్ల్యు ముల్లే కూర్చారు (ప్రెస్)

రవీంద్రకళను గూర్చి సదస్సు

జయపూర్, మే 16

రవీంద్రకళపైన ఒక సదస్సు కుకేంద్ర శాస్త్రీయ పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల శాఖమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ మే 27 న యిక్కడ ప్రారంభోత్సవం చేస్తారు యీ సదస్సును ఒక స్థానిక హిందీ సాహిత్య పత్రిక 'నిష్ఠ' అనేదియేర్పాటు చేస్తున్నది ఈ సదస్సు రాజస్థాన్ లలిత కళా అకాడమీ వారి ఆధ్వర్యాన యేర్పాటుచెయ్యబడుతున్నది ప్రముఖ పండితులందరూ పాల్గొంటారని అనుకుంటున్నారు (ప్రెస్)

'విశ్వమాత' బిరుద ప్రదానం

న్యూయార్క్ మే 16

కోడసియాత్రికుడు లెఫ్ నెంట్ కొలొనెల్ జాన్ గ్లెన్ తల్లి మిసెస్ జాన్ గ్లెన్‌కు అమెరికన్ మదర్స్ కమిటీ విశ్వమాత" బిరుదాన్నిచ్చి గౌరవించింది (ప్రెస్)

ఇండియాకు 'యునిసెఫ్' సహాయం

ఐక్యరాజ్యసమితి మే 16

ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శిశుసంక్షేమ అత్యవసర నిధినుంచి యిది 16 సంవత్సరాల క్రితం యేర్పడ్డ వచ్చున్నంటి భారతదేశం యితరం అన్ని దేశాలకన్న యెక్కువగా సహాయం పొందిందని ఒక సమితి యేజన్సీ తెలుపుతున్నది పాలకు వికలాంగులైన శిశువుల పునరావాసానికి మలేరియాకు కుష్ఠు. క్షయ ట్రకోమా యీవ్యాధులనదుపులో పెట్టేందుకు భారతదేశం 33,655,000 ల డాలర్లు పొందింది.

ఒరిస్సాకు 185 క్రొత్త తపాలా కార్యాలయాలు

కటక్, మే 16

వర్తమాన సంవత్సరపు మొదటి మూడు మాసాలలో తంతితపాలా శాఖవారి ఒరిస్సా విభాగంలో మొత్తం 185 క్రొత్త తపాలా కార్యాలయాలు 208 టెలిఫోన్ కనెక్షన్లు యేర్పాటు చెయ్యబడ్డట్లు యిక్కడ అధికారికంగా తెలుపబడింది. జనాభా అంపనిమధ్య కెంకనల్ మహిమాగడిల మధ్య, మెయిల్ -మోటారు సర్వీసు ప్రవేశపెట్టబడింది. (ప్రెస్)

కార్యాలయం మార్పు

హైదరాబాదు మే 16

వరంగల్ లోని జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయాన్ని. ప్రాంతీయ యాత్రా సమాచారాధికారి కార్యాలయాన్ని సుబేదారి నుంచి హనుమకొండ చౌరస్తా వద్దగల మార్కు భవన్‌కు మార్చారు.

జపాన్ బృందంచే జుగల్ హిమల్ శిఖరారోహణ

ఖాట్మండూ. మే 16

ఈ నెల 8 5 తేదీల నాడు హిమాలయ పర్వతాలలోని జుగల్ హిమల్ ధవళశిఖరాన్ని జపాన్ పర్వతారోహకులు చేరినట్లు నేపాల్ విదేశాంగ కార్యాలయం పంపిన ఒక వార్త తెలుపుతోంది.

ఏడుగురున్న ఈ బృందంలో ఇద్దరు మొదట 8 వ తేదీన చేరుకున్నారని, తర్వాత ఇద్దరు,ముగ్గురుకలసిరోజు రెండు బృందాలు 5 వ తేదీన ఉదయం 9-30 గంటలకు. 11-30 గంటలకూ అధిరోహించారు. విదేశాలు నేపాల్, జపాన్ పరాకాష్ఠని పర్వత శిఖరంపై ఎగురవేశారు.

బృందనాయకుడు శ్రీ ఎ తకహాసి తన్న తతిమ్మాభారంతా శిఖరాన్ని చేరుకున్నారు. ఈ పర్వతాన్ని ఎక్కటంలో ఇది నాలుగో ప్రయత్నం. 1959 తర్వాత 1960, 1961 లలో జపాన్ వారు రెండు ప్రయత్నాలు చేశారు. (పి. టి. ఐ.)

అణ్వాస్త్ర పరీక్షల పునరుద్ధరణకు రష్యా సన్నాహాలు

కృశ్చేవ్ ప్రకటన

వార్సా పోలెరియా. మే 16

ప్రెసిడెంట్ కెన్నెడీ అణ్వస్త్ర యుద్ధ ప్రమాదంతో బెదిరిస్తున్నారు కనుక. పాటవ పరీక్షలను పునరుద్ధరించడానికి సోవియట్ యూనియన్ సన్నాహాలు చేస్తున్నదని, కృశ్చేవ్ నేడు ఇక్కడ ప్రకటించారు.

నేటి ఉదయం ఇక్కడ డాక్యార్డ్స్‌ను సందర్శించే సందర్భంలో పోలెరియన్ నావికులతో శ్రీ కృశ్చేవ్ పైవిధంగా ప్రకటించారు

ఆయుర్వేద పండితునికి సన్మానము

కెనాలి. మే 16

శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులమునందు జరిగిన ప్రావిజనల్ రిజిస్ట్రర్డు ఆయుర్వేద వైద్యుల శిక్షణా తరగతుల మూడవ బ్యాచికి ఈనెల 11 వ తేదీన ప్రారంభోత్సవము అయుర్వేద ఆచార్య శ్రీ తేజోమూర్తుల గురు సాధనగారు జరిపారు. ప్రప్రథమముగా శ్రీ ధన్వంతరి పూజా కార్యక్రమము జరిపిన తరువాత శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులమ్ సంస్థాపకులు శ్రీ కవిరాజ మోహన్ గారు గురుకులమ్ ప్రారంభించినప్పటి నుండి జరిగిన కార్యక్రమము వివరించారు.

ఆంధ్ర ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్సు రిజిస్ట్రేషను అక్టు ప్రకారం ఆంధ్ర ఆయుర్వేద బోర్డులో రిజిస్టరు పొందివారికులకు హాజరు కావలసిన వైద్యులకు బోర్డువారు నిర్ణయించిన నిలబడ్డ నమవరించి 1. ఆయుర్వేద మూల సిద్ధాంతములు శారీరము. 2. స్వాస్థ్య విజ్ఞానము, గ్రామ పారిశుధ్యము 3, ద్రవ్య విజ్ఞానము, 4 రోగ విజ్ఞానము, చికిత్సా విజ్ఞానము, 5. ప్రసూతి విజ్ఞానము, 6. ప్రతిపత్తి విజ్ఞానము ఫస్టు ఎడ్ లను గురించి శిక్షణ యివ్వబడుచున్నది. ఇప్పటి వరకు శిక్షణ పొందిన వారు గురుకుల పరీక్షలలో బోర్డు పరీక్షలలో కృతకృత్యులైనవారని గ్రామ వైద్యుల విజ్ఞానాభివృద్ధికి ప్రయోజన కరమైన కార్యక్రమము నడుపబడు చున్నదని దేశంలో రిజిస్టరు పొంది పరీక్షలకు హాజరు కావలసిన వైద్యులు వేల సంఖ్యలో గలరని వీరందరు ముందుకు రాగలిగితే శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకులం శాఖలు జిల్లాల వారీగా ఏర్పాటు చేయగల ఆలోచన గలదని తెప్పారు. శ్రీ తేజోమూర్తుల గురుబాధంగారు శ్రీ ధన్వంతరి పూజా విశేషములను గూర్చి మాట్లాడి తరగతులలో ఆయుర్వేద మూల సిద్ధాంతముల విశాగమును లోతుగా వివరించారు.

పండిత సన్మాం

మధ్యాహ్నం జరిగిన శ్రీ తేజోమూర్తుల గురుబాధంగారికి సన్మానము జరిగింది. శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద గురుకుల నిర్వాహకులు శ్రీ కవిరాజ మోహన్ గారు పుష్పమాలలతో శ్రీ గురుబాధం గారిని అలంకరించి సూతన వస్త్రములు సమర్పించారు. సన్మానసభకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఉపాధ్యక్షులు విద్యత్ వైద్యులు శ్రీ చందు సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కవిరాజ్ మోహన్ ఆయుర్వేద విశారద వి.నాగేశ్వరశర్మ. ఆయుర్వేద అలంకార ఆనవపరం.ఆహాంచనీయం"అని నిమితి అధికారులకు మించినవని, వాటికి బ్రిటన్ కట్టుబడి ఉండబోదని బ్రిటన్ ప్రతినిధి కాలిస్ క్రోపే ప్రకటించారు

సమస్యల పరిష్కారానికి సమితి దోహదం చేయాలికాని వాటినిమరింత క్లిష్టంచేయరాదని. ఈ నిర్ణయ వల్ల జరిగేది ఆరెండో పరిణామమేనవే భయపడవలసి వస్తున్నదని బ్రిటన్ ప్రతినిధి అన్నారు.

జనరల్ అసెంబ్లీచే ఉత్తర రొడీషియాకు స్వాతంత్ర్య ప్రదానం తేదీని నిర్ణయించేట్టుగా చేయాలనే ప్రయత్నం జరుగుతున్నదనీ అది. శోచనీయమనీ ఆయన అన్నారు

స్వాతంత్ర్య ప్రదానం తేది విషయం ఆ ప్రాంతం ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులకు పాలక రాజ్యానికి మధ్య జరగనున్న చర్చలలో నిర్ణయం కావలసి ఉన్నదని ఆయన అన్నారు.

బయటివారి జోక్యంవల్ల ఈ కార్యక్రమానికి వాసికలుగ గలదనీ ఆయన అన్నారు.

కువైట్, ఇరాక్ సరిహద్దు పరిస్థితి

సైనికపరిశీలకులను పంపడానికి అరబ్‌లీగ్ నిర్ణయం

కైరో మే. 16

కువైట్. ఇరాక్ సరిహద్దుపరిస్థితిని పరిశీలించే నిమిత్తం అరబ్‌లీగ్ త్వరలో సైనిక ప్రతినిధివర్గాన్ని పంపనున్నది.

పెట్రోలుతో సంపన్నమైన కువైట్ తమ దేశానికి చెందినదేనని ఇరాక్ ప్రభాని పదేపదే ప్రకటిస్తున్నందువల్ల సరిహద్దులో పరిస్థితి కొంతవరకు వ్యాకులతా పూరితమైంది.

కువైట్‌రక్షణకై అరబ్‌లీగ్ ఇదివరకు సేనలను పంపి ఆ దేశ స్వతంత్ర స్థితిపత్తిని గుర్తించినది కాని ఇరాక్ మాత్రం తన కోర్కెను విడవాడలేదు.

తత్ఫలితంగా సాయుధశకటాలు వాటిని నడిపే సాంకేతికులకై కువైట్ పరిపాలకుడు బ్రిటన్‌ను అభ్యర్థించారు. అరబ్‌లీగ్ సామర్థ్యంలో కువైట్ పాలకునికి పూర్తివిశ్వాసంలేకపోవటమే వీనికి కారణం కావచ్చునని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కువైట్‌కు అయుధాలను సైనిక సిబ్బందిని బ్రిటన్ సంపటంవల్ల అక్కడి పరిస్థితి మరింత ఉద్రేకపూరితం కాగలదని కైరోపత్రికలు విమర్శలు కొనసాగిస్తున్నాయి. (పి. టి. ఐ.)

ఎగుమతి వస్తువుల తయారీపై అధికశ్రద్ధ

ఉత్పత్తిసాధక సిబ్బంది మహాసభ సిఫార్సులు

న్యూఢిల్లీ. మే 16

గత మూడు రోజులుగా చర్చలు జరిపి నేడు సమాప్తిచెందిన ఉత్పత్తి సాధక సిబ్బంది సమావేశంలో విస్తృత ప్రాతిపదికపై ఉత్పత్తికి తగినంతగా వృద్ధిచెయ్యడం ముఖ్యమే అయినా ఎగుమతుల అవసరాల కనుగుణంగా కొని ప్రత్యేక యూనిట్లపై కేంద్రీకరణ అవసరమని భావించబడింది. ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో కోరబడింది.

ఇతోధిక ఉత్పత్తికోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని చర్చించటానికి నియమింపబడిన నేడు గ్రూపులలో ఒకటి, యజమానులూ, కార్మికులూ సరవ్వరం సంప్రదించుకొని ఉత్పత్తికి సంబంధించిన అన్ని విషయాల్లో మా - అంశాలు వివిధ ఉత్పత్తి పద్ధతులను కార్మికులకు బోధించటం, కార్మికులకు సౌకర్యాలు కలిగించటం, కూలిని నిర్ణయించటం ఉత్పత్తి ఎక్కువ కారణంగా కార్మికుల్ని పనిలోనుంచి తొలగించకుండా వుండటం కావలసిన పనిహక్కులేనప్పుడు సద్దుబాట్లు చెయ్యటం, వగైరా.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యం క్రింద నడుపబడుతున్న వివిధ శిక్షణా కేంద్రాల కార్యక్రమాల మధ్య సమన్వయం కుదరటానికి తగిన యంత్రాంగాన్ని నెలకొల్పాలని సమావేశం శిఫార్సు చెయ్యబడింది. వీటిలో కొన్ని ఉక్కు. భారీ విద్యుత్. భారీఇంజనీరింగ్ పరిశ్రమలకు ఉపకరించే ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని కోరబడింది.

లఘువిశ్రమలలో ఉత్పత్తిని పరిశీలించిన గ్రూపు ప్రస్తుతం పరిశ్రమల్ని నెలకొల్పే వద్దతుల్లో అభివృద్ధి కరమైన మార్పుల్ని సూచించి, గ్రామీణ ప్రాంతాలలో కొత్త పరిశ్రమలు స్థాపించటానికి అనుసరించే విధానాల్ని కూడా శిఫార్సు చేసింది. లఘు పరిశ్రమల సంస్థల సమూహాస్థాపకర్తలను నెలకొల్పి సహకార సంస్థల ద్వారా ముడి సరుకుల కొనుగోలును తయారైన సరుకుల అమ్మకాన్ని ఏర్పాటుచెయ్యాలని కూడా ఈ గ్రూపు అభిప్రాయపడింది. విదేశ మార్కెట్‌లకు పంపటానికి అనువైన నెలవని వస్తువుల్ని జాతీయ ఉత్పత్తి సంఘం ఎన్నికచెయ్యాలని సమావేశం సూచించింది. (పి. టి. ఐ.)

బొగ్గు సరఫరా చిక్కుల పరిష్కారానికి సమగ్రపథకం

నదీ, రోడ్డు మార్గాల ద్వారాకూడా రవాణా ఏర్పాటుకు నిర్ణయించినట్టు లోక్‌సభలో శ్రీ మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ మే 16

రైళ్ళద్వారా రవాణాకు ఏర్పడిన ఇబ్బందుల్ని అధిగమించటంకోసం నదీ రోడ్డు రవాణా సమగ్ర పథకాన్నో దాన్ని ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్ర గనుల, ఇంధన శాఖల మంత్రి శ్రీ కె డి మాలవీయ నేడు లోకసభలో ప్రకటించారు.

తన మంత్రివర్గ గ్రాంటు డిమాండ్ల మీద జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ మాలవీయ, ఉత్పత్తిని ఎక్కువ చేసే విషయంలో వాగ్దానం ఇస్తే, బొగ్గుధర దగ్గర్నుంచి కావలసిన సౌకర్యాల్ని ప్రైవేట్ రంగానికి కల్పించటానికి ప్రభుత్వం సుముఖంగా వుందని అన్నారు. 75 కోట్ల రూపాయల వరకు చెయ్యబడిన డిమాండ్లను సభ కాదు అమోదించారు.

లాభదాయకంగాని గనులను గురించి ప్రస్తావిస్తూ శ్రీ మాలవీయా అమూల్యమైన జాతీయసంపదను పొదువుచేయుటకోసం చాటిని చివరికి జాతీయంచెయ్యక తప్పదేమోనని అన్నారు.

పెట్రోల్ ను గురించి మాట్లాడుతూ విదేశీ ఆయిల్ కంపెనీలు విధించేపెట్రోలు వరకుల ధరను తగ్గించాలని ప్రభుత్వం హెచ్చరిస్తుందని ఆయన అన్నారు.

ఆస్సాంలోని నూన్‌మతి నూనెశుద్ధి కర్మాగారం పనిచేసే విధానాన్ని మంత్రి సమర్థించారు. కొద్ది కాలాల్లోనే అది మామూలుగా పనిచెయ్యటం పారంభిస్తుందని శ్రీ మాలవీయ తెలిపారు. కొద్ది కాలాల్లోనే దేశంలో నెలకొల్పబడిన మూనెశుద్ధి కర్మాగారాలన్నీ సాధారణంగా అవి ప్రారంభించి అయిదు సంవత్సరాలలోనే ఎనిమిది నెలలముద్దపే పరిపూర్ణ ఉత్పత్తిని సాధించగలిగాయని ఆయన వివరించారు.

కాంపేసు గురించి ప్రస్తావించి అరొక నూనె కేంద్రమని కాసెన్నడూ చెప్పుకోండ లేదన్నారు. నూనెకన్న గ్యాస్ మాత్రమే అక్కడ ఎక్కువ ఉందని అయితే నూనెను ఎక్కువగా కనుగొనాలనే మన లక్ష్యమని శ్రీ మాలవీయ అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో గనులపై హక్కుల్ని గురించి రాష్ట్రప్రభుత్వానికీ కేంద్ర ప్రభుత్వానికీ మధ్య తీర్పుకలిగిన వివాదాన్ని ప్రస్తావించి శ్రీ మాలవీయ ఈ వివాదాన్ని పరిష్కరించేందుకుగాను తాను త్వరలో కలకత్తా సందర్శించనున్నానని చెప్పారు. ఈ విషయం గురించి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో ఇంతకు పూర్వమే చర్చించానని చాల త్వరలోనే వివాదం పరిష్కార మవుతుందనీ తన ఆశాభావాన్ని శ్రీ మాలవీయ ప్రకటించారు.

అనేక అతుల రూపాయల వ్యయంతో రూపొందింపబడిన రకంశాంట్టి కోయాలి (గుజరాత్) నూనెశుద్ధి కర్మాగారాన్ని మరొకచోటుకు తరలించటం పాధ్యం కాదని శ్రీ మాలవీయ చెప్పారు.

అంతకుముందు జరిగినచర్చలోనూన్ మతిలో నెలకొల్పబడిన ప్రభుత్వ రంగపు ప్రథమ నూనె శుద్ధి కర్మాగారం పనిచేసే తీరులుగురించి ఘాపైన వివరాలు చెయబడ్డాయి. వి. యస్. పి. సభ్యుడు శ్రీ హెచ్. పాటు ఒక ఉన్నతాధికార విచారణా సంఘాన్ని కర్మాగారం కార్యాచరికంగా ఎదుర్కొన్న ఇబ్బందుల్ని పరిశీలించవలసిన నియమించాలన్నారు.

మరి కొంతమంది సభ్యులు బొగ్గు ఉత్పత్తి పడిపోతుందనీ. రైల్వే శాఖకూ గనుల, ఇంధనశాఖకూ మధ్య సమన్వయం కనిపించటం లేదనీ ఆందోళన వ్యక్తం చేశారు. క్రమంగా బొగ్గుల గనుల్ని జాతీయం చెయ్యాలనే సూచన కూడా చెయ్యబడింది. శ్రీమతి రేణూ చక్రవర్తి (కమ్యూనిస్టు) మాట్లాడుతూ నున నిర్దిష్ట విధానాన్ని చెప్పగల్గే శక్తి గల విదేశగుత్త కంపెనీల్ని ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి వుండాలని అన్నారు.

సరిహద్దు సమస్యపై భారత ప్రభుత్వానికి కిమ్యూనిస్టు పార్టీ మద్దతు

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ పునరుద్ఘాటన

శ్రీనగర్. మే 16

లోక్‌సభలో కమ్యూనిస్టు డిప్యూటీ నాయకులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ నేడొక ఇంటర్ వ్యూలో భారతకమ్యూనిస్టుపార్టీ చైనా పాకిస్తాన్‌లే ఆక్రమంగా ఆక్రమింపబడిన కాశ్మీర్ విషయంలో సరిహద్దుల్ని నిర్ణయించాలనే చేసే ఆలోచనకు తన పూర్తి అమోదాన్ని తెలుపుతోందని పునరుద్ఘాటించారు. "ఈ సమస్యపై భారత కమ్యూనిస్టు పార్టీ భారత ప్రభుత్వ వాదనను సమర్థిస్తుంది." అని ఆయన చెప్పారు.

"ఒకవేళ చైనా భారత దేశంపై దండెత్తితే" మీ పార్టీ చైనా ఏమిటి అనేప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ ముఖర్జీ "అది నేపాలం ఆర్థరహితమైన ప్రశ్న. భారత చైనా దేశాలమధ్య సరిహద్దు సమస్య శాంతియుతంగా తీర్చి స్కార మవ్వాలనేమనం ఆశిద్దాం" అని అన్నారు.

అయితే, "నిజంగా చైనాగాని, మరొక రాజ్యంగాని మన సరిహద్దులకు ప్రమాదం కలిగిస్తుంటే తటస్థిస్తే, మనదేశ భూభాగాన్ని పరిరక్షించుకోవడంలో కమ్యూనిస్టులు దృఢనిశ్చయులై వున్నారు." అని శ్రీ ముఖర్జీ అన్నారు.

"మొత్తంమీద భారతప్రభుత్వమూ, ప్రధానమంత్రి పరిపక్వత మనపక్షాన అనుసరిస్తున్న విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తోంది" అని ఆయన వివరించారు. (పి. టి. ఐ.)

పాలస్తీనా శరణార్థుల సమస్య

సమితి కొత్త పథకం అరబ్ రాజ్యాలచే తిరస్కృతి

కైరో. మే 16

పాలస్తీనా శాంతిశోధకుల సమన్వయ ఐక్యరాజ్యసమితి మాట్లాడిన మాటల పథకాన్ని సమైక్య అరబ్ రిపబ్లిక్ సహా అనేక అరబ్ రాజ్యాలు తిరస్కరించాయి.

సమితి ప్రత్యేక ఉద్యోగి జార్జ్ జోసెఫ్ జాన్‌సన్ సమర్పించిన ఈ పథకంలో మమారు పదిలక్షల అరబ్ శరణార్థులలో ముప్పయి వేల మందిని ఇజ్రాయిల్ లోని తమస్వగృహాలకు తిరిగి రమ్మని ఆహ్వానించాలని మాటిచ్చబడింది.

ఈ ప్రయత్నమే ఫలిస్తే మిగిలిన కొంత శరణార్థులు కూడా 1948 లో ఆమోదింపబడిన సమితి తీర్మానం ప్రకారం తమ పూర్వ నివాసాలకు వచ్చే వీలు కలుగుతుంది.

తన సంభాషణలు సాధించిన అభివృద్ధిని సమితికి తెలుపటానికి డాక్టర్ జాన్‌సన్ వీరిలో మంచి సూయార్క్‌కు తిరిగి ఈ నెలాఖరు మొదట్లో ప్రయాణమైనట్లు వెళ్లారు.

పాలస్తీనా సమస్యకు ఇలాంటి అసంపూర్ణ పరిష్కారానికి తాము వ్యతిరేకులమని సమైక్య అరబ్ రిపబ్లిక్ అధికారులు డాక్టర్ జాన్‌సన్‌కు చెప్పారు. సమితి తీర్మానాలన్నిని పూర్తిగా అమలు పరచాలన్నారు. ఈ తీర్మానాలప్రకారం పాలస్తీనా లో అరబ్ రాజ్యమొకటి ఏర్పడి ఇజ్రాయిల్ తో కొత్తరాజ్యం సరిహద్దును నిర్ణయించుకుంటుంది.

సమితిలో ఆమోదించబడిన విభజనతీర్మానంతర్వాత కొత్త అరబ్ రాజ్యంలో వుండాల్సిన కొన్ని భూభాగాల్ని ఇజ్రాయిల్ ఆక్రమించింది ఈ లోపుగా ప్రెసిడెంట్ నాజర్‌గారు ప్రాంతానికి స్వపరిపాలనా పద్ధతిని పాటించి, దానిని భావి అరబ్ రాజ్యానికి వారిదిగావుండేట్టు చర్యతీసుకున్నారు. (పి. టి ఐ)

సైగాన్, మే 16

ఫనిపిక్‌లో అమెరికా దక్షిణ దళాల ఉపసేనాధినేత,థాయిలెండ్ లో కొత్తగా నియమించబడిన అమెరికా సైనిక దళాల అయిన లెఫ్టినెంట్-జనరల్ జేమ్స్ రిచర్డ్‌సన్ రేపు ఇక్కడికి వస్తారని తెలిసింది ఆయన థాయిలెండ్, దక్షిణ వియత్నాంలలో అమెరికన్ సైన్యాల్ని నడుపుతున్న జనరల్ పాల్ హార్కిన్స్‌తో చర్చలు జరుపుతారని సైనిక వర్గాల వారన్నారు (రాయిటర్)

బొంబాయి నగరంలో హోటల్ పనివారిసమ్మె

రాళ్ళు రువ్వుకొన్న సంఘటనలలో 33 మందికి గాయాలు, 79 మంది అరెస్టు

బొంబాయి, మే 16

బొంబాయి లేబర్ యూనియన్ నిర్ణయంప్రకారం నేడు జరిగిన సమ్మెలో పాల్గొనని 20 మంది హోటల్ పనివారికి 13 మంది పోలీసు ఉద్యోగులకు నగరంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘటనలలో గాయాలు తగిలినవి.

ఈ సంఘటనల సందర్భంలో 79 మందిని అరెస్టుచేసినట్టు కూడా పోలీసు అధికారులు ప్రకటించారు.

రాళ్ళు రువ్విన సంఘటనలలో 160 హోటళ్ళలోని ఫర్నిచర్, తదితర సామాగ్రులు ధ్వంసమైనట్టు హోటల్ యజమానుల సంఘం ప్రతినిధి పేర్కొన్నారు.

తమ సంఘం దౌర్జన్య చర్యలను ఖండించిందనీ, హోటల్ యజమానుల చర్యలకు రెచ్చిపోవద్దని తాము ఆదేశించామని పనివారి సంఘం అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండిస్ అన్నారు.

మొత్తం 80వేలమందిలో సుమారు 80వేలమంది 85వేల మందివరకు హోటల్ పనివారు సమ్మెలో పాల్గొనటంతో నగరంలోని 9000 హోటళ్ళలోను చాదాపు 75శాతం నేడు మూతపడ్డాయి

కనీస వేతనాలను నిర్ణయించేందుకై ప్రభుత్వం ఒక కమిటీని నియమించాలనే తమ కోర్కెను ప్రజల దృష్టికి కొనిపావటానికై బొంబాయి లేబరీ యూనియన్ నేడు ఈ సమ్మెను నిర్వహించింది.

పనివారు నేటి మధ్యాహ్నం రెండు ఊరేగింపులు జరిపారు. నగర కార్పొరేషన్ హోలువద్ద వారు ప్రదర్శనలు జరిపారు.

సచివాలయం వద్ద బహిరంగ సభ జరిపారు ఐదుగుగు సభ్యులతో కూడిన పనివారి ప్రతినిధి వర్గం శ్రీ ఫెర్నాండేస్ నాయకత్వాన రాష్ట్రకార్మిక ఉపమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు.

నగరంలోని హోటల్ పనివారి స్థితిగతుల పరిశీలనకై కమిటీని నియమించే విషయం ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆ ఉపమంత్రి విలేకరులతో గోష్ఠిలో ప్రకటించారు. (పి టి ఐ)

అలహాబాదు మే 16

ఉత్తర రైల్వేలో ప్రయాగ రైల్వే స్టేషన్ వద్ద ఒక గూడ్సురైలు హఠాత్తుగా తమ పైనుంచి పోగా, ఇరువురు రైల్వేఉద్యోగులు మరణించారు. రైల్వే పనివారు ఫిష్ పేట్ల భాగుచెస్తూఉండగా ఈ దుస్సంఘటన జరిగింది. (ప్రెస్)

భారత విశ్వవిద్యాలయాల్లో వయోజనవిద్యకు స్థానం

జయపూర్. మే 16

"భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లోని విద్యావిషయాలలో వయోజన విద్యకూడా చేర్చబడాలని రాజస్థాన్ విశ్వవిద్యాలయం వైస్ - ఛాన్సలర్ డాక్టర్ మోహన్‌సింగ్ మెహతా సూచించారు. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు బ్రిటన్ విశ్వవిద్యాలయాల పక్కీలో ప్రజలందరి మేలుకోసం పాటుపడడం లేదని అన్నాడాయన యిటీవల ప్రపంచపర్యటన ముగించుకొని వచ్చిన డాక్టర్ మెహతా ఆస్ట్రేలియా, కెనడా ముఖ్యంగా అమెరికా సంయుక్తరాష్ట్రాలు -యీ దేశాల్లోని విశ్వవిద్యాలయాలు చాలా చురుకుగా పనిచేస్తున్నాయని అన్నాడు బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయంలో మామూలు విద్యార్థులసంఖ్యతోటే అంతే నియోజన విద్యార్థులసంఖ్య కూడాఉందని అన్నాడాయన (ప్రెస్)

నైనిటాల్‌లో శ్రీమంతుల హోటల్

నైనిటాల్, మే 16

యాత్రికుల ప్రయోజనార్థం నైనిటాల్‌ల

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ 4256

100 కిలోగ్రాముల తూకం

బుధవారం 16-5-1962

సన్నబియ్యం పా.	74-00	84-00
సన్నబియ్యం కొ.	62-00	74-00
ముక్కు బి.	50-00	52-00
పప్పుచెక్కు	57-00	60-00
10 నెం బి.	52-00	53-00
గోధు	46-00	48-00
94 నెం బి.	31-00	36-00
యర్ర కారె బి.	63-00	65-00
కుసుమ బి.	59-00	60-00
పల్లీ కొన్నులు	44-00	46 —
పల్లీ ..	38-50	41-50
పల్లీ ..	38-00	39-00
పసుపు	149-00	150-00
పెద్ద కందులు	45-00	47-75
చిన్న కందులు	50-00	53-70
శనగలు	48-00	53-00
మినుములు	71-00	78-50
పెసరలు	45-00	48-00
అలసందలు	27-00	28-00
జొన్న	45-00	52-00
మిర్చి	150-00	185-00
ఉలవలు	81-00	93-00
వెల్లిగడ్డ	9-00	11-75
గోధుమలు	57-00	64-00
ఎర్ర గోధుమలు	50-00	53-00
తెల్ల గోధుమలు	55-00	58-00
తుమలు	49-00	54-00
నువ్వులు	120-00	134-00
పలుకు	74-00	79-00
పెద్ద ఇలాచి	103-00	104-00
అముదాలు	61-00	63-00
పత్తి-గింజలు	33-50	39-00
నూనె 10 కి. గా	18-00	18-12
పెద్ద కందిపప్పు	65-00	70-00
చిన్న కందిపప్పు	60-00	62-00
పెసర పప్పు	100-00	102-00
పెసర పప్పు	70-00	72-00
పెసర పప్పు	51-00	53-00
పెసర పప్పు	62-00	63-00
పెసర పప్పు కొ.	41-00	43-00
ఉలియాలు కొ.	60-00	62-00
ఇలాచి కాయ	68-00	—

దొడ్డపాటి భూమయ్య నారాయణ
వెంకటి బంగారం నగల వర్తకులు
సిద్దంబర్జీ బజార్
ఫోన్ 6260

బంగారు	125-00
పాత మార్కు బిళ్లలు	125-25
తెండి కిలో	228 00
10 గ్రాములు	2-32
వెండి	95-00

బొంబాయి మార్కెట్

బొంబాయి మే 14

జులియన్	
తెండి రెడి	220-05
కాయిదా	217-05
బంగారం రెడి	124-00
కాయిదా	121-00
వెండి	97-50
పత్తి-కాంగార్ రెడి	229-268
ఉప్లూ-ధోలేరా	213-219
కెల్లా	229-258 00
విజయ-బ్రోచ్	259-293

నూనెగింజల [వాయిదా]

ఆముదాలు జూన్)	165-62
వేరు సెనగ (మే)	202-75
అవిశె జూన్)	37-19
పత్తి గింజలు (జులై)	99-50

నూనెగింజలు (రెడి)

వేరుసెనగ పెద్దవి	42-75
(నిజాం)	43-50
కోరమాండల్	45.00
అవిశె పెద్దవి)	36.12
(చిన్నవి)	34.50
ఆముదాలు (మద్రాసు)	32.75
(పెద్దవి)	31-37
వేరు సెనగనూనె రెడి	17-75
అవిశెనూనె రెడి	15-85
ఆముదం మొదటి రకం	14-55
రెండవ రకం	14-25
కొబ్బరి నూనె	27-00
మిరియాలు	168-00
పొదరసం	2150
కర్పూరం (రెడి)	18-00
లవంగాలు	320-00
దాగిముక్కు	530-00
పసం	188-00

భద్రతామండలి సమావేశం వాయిదాకై ఘనా యత్నం

ఐక్యరాజ్యసమితి మే 16

కాశ్మీర్ సమస్యపై చర్చను కొనసాగించే నిమిత్తం భద్రతామండలి సమావేశాన్ని వాయిదా వేయాలని ఘనీ, ఇండియాలు గతరాత్రి ప్రతిపాదించారు.

కనీసం ఒకవారం పాటయినా సమావేశాన్ని వాయిదా వేయడానికి గల అవకాశాలపై ఇతర సభ్యులతో అధ్యక్షుడు డాక్టరు టింగ్ ఫూ మూంగ్ సమాలోచనలు జరుపుతున్నారు మరి మూడు వారాల వరకూ భద్రతామండలి సమావేశం వాయిదవడాలని ఇండియా కోరినప్పటికి కనీసం రెండు వారాలలోనే వాయిదా వేయాలని ఘనా అభ్యర్థించింది

లోగడ నిర్ణయించిన ప్రకారం ఈ సమావేశం భారత కాలమానం ప్రకారం రేపు రాత్రి గం 8 లకు ప్రారంభం కావలసిఉన్నది

కాశ్మీర్ వివాదంపై చర్చను రేపే ప్రారంభించడం ఇండియాకు అసౌకర్యం కాగలదని ఈ అభ్యర్థన చేసిన ఘనా ప్రతినిధి అలెక్స్ క్వైసన్ సాకే వివరించినట్లు దౌత్యకార్యాలయ వర్గాల వారు తెలిపారు

కాశ్మీర్ సమస్యపై భారతప్రభుత్వ సలహాదారులు గతవారంలో వెళ్ళిపోవడం జరిగినదని సమావేశానికి హాజరవాలని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ తలిస్తే ఆయనకు వ్యవధి నివ్వాలని పేర్కొంటూ రేపటి ఈ సమావేశానికి ఇండియా సిద్ధంగా లేదని శ్రీ సి యస్ ఝా వాదించారట. కాశ్మీర్ సమస్యపై చర్చించే నిమిత్తం భద్రతామండలి ఇట్లు సమావేశం కావడానికి ఇండియా వ్యతిరేకిస్తున్నది.

(యు యస్ ఐ)

ఆయుర్వేద ప్రవీణ పరీక్షా ఫలితాలు

గుంటూరు, మే 16

గతమార్చి నెలలో జరిగిన ఆయుర్వేద ప్రవీణ పరీక్షా ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.

ఫైనల్ సంవత్సరం:
ద్వితీయ శ్రేణి 165, 166
తృతీయ శ్రేణి 169 మాత్రమే
మూడవ సంవత్సరం:
ద్వితీయ శ్రేణి 57 మాత్రమే
తృతీయ శ్రేణి 45 నుంచి 47 49 నుంచి 52 54 55 56 60 మాత్రమే
రెండవ సంవత్సరం:
తృతీయ శ్రేణి 36 38 39, 43 మాత్రమే
మొదటి సంవత్సరం:
ప్రథమ శ్రేణి 25 26
తృతీయ శ్రేణి 27 మాత్రమే.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాదు మే 16

ఒక ఉద్యోగిని పని నుంచి తొలగించినందుకు గుంటూరు కలరంగ్ జనపనార మిల్లు యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడ్డ వివాదాన్ని గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

ఇద్దరిని పని నుంచి తొలగించినందుకు విజయవాడలోని ఫ్యాక్టరీ కార్మిక సంఘ ప్రతినిధులైన షేక్ మహబూబ్. పి. హెచ్. గోపాలన్‌లకు కొండవల్లిలోని సత్యనారాయణ అయ్యంగార్ నూనె మిల్లు యజమానులకు మధ్య ఏర్పడిన తగాదాను కూడా గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించారు

బెరుబారీ బదలీ సమస్య

లోక్‌సభలో శ్రీమతి లక్ష్మీమీనన్ వివరణ

న్యూఢిల్లీ మే 16

పాకిస్తాన్‌కు బెరుబారిని బదలీచేసే విషయంపై సరిహద్దు రేఖను నిర్ణయించే కార్యక్రమం పనే తొలకరివాటికి పూర్తి కావచ్చని విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్ సభలో తెలియజేశారు.

శ్రీ మహావీర్ త్యాగి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సరిహద్దు నిర్ణయం కాక మునుపే బదలీ జరుగుతుందని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు

బెరుబారి బదలీ విషయం నిర్ణయమైనందున ఇప్పుడు పునః పరిశీలన జరపవలసిన అవసరం లేదని శ్రీమతి మీనన్ అన్నారు.

బెరుబారి ప్రాంతాన్ని ప్రత్యేకించి సరిహద్దు నిర్ణయించడానికి తూర్పు పాకిస్తాన్ భూభాగంలో శాశ్వతాధికారాన్ని భారత ఉద్యోగులు ఉండవలసివస్తుందని, ఆ కాలంలో వారిని నిర్బంధించాలనేహామీ ఢాకాప్రభుత్వం ఇవ్వలేదనీ, అందువల్ల నే ఈ కార్యక్రమంలో జాప్యం ఏర్పడిందని శ్రీమతి మీనన్ తెలియ జేశారు భారత సర్వే అధికారులను 1961 లో దర్శనపద్ధ అరెస్టు చేయటంవల్ల ఈ హామీ తీసుకోవలసిన అవసరం ఏర్పడిందని తెలియజేశారు

కర్నూలు జిల్లా గోవర్ధనగిరి గ్రామ ప్రజల పక్షాన పంచాయితీ బోర్డు అధ్యక్షుడు గత నెల 24వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డికి సన్మాన పత్రాన్ని సమర్పించినప్పటి దృశ్యం

ఎయిడెడ్ స్కూళ్ళలో టీచర్ల స్థితిగతులు

పరిశీలనకు ప్రత్యేక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాదు, మే 16

ప్రయివేటు పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిశీలనకు ప్రత్యేకంగా ఒక సంఘాన్ని నియమించాలని అఖిల హైదరాబాదు ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ కె నారాయణమూర్తి నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పీడిస్తున్న ఉద్యోగ పరిస్థితుల పట్ల తెలంగాణా ప్రాంతంలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు చాలా ఆందోళన చెందుతున్నారని శ్రీ నారాయణమూర్తి యిక్కడ జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగానికి భద్రత లోపించడం సకాలంలో జీతాలు చెల్లించక పోవడం తెలుపు మంజూరు చేయకపోవడం మొదలగు కష్టాలకు ఉపాధ్యాయులు గురౌతున్నారని ఆయన వివరించారు

ప్రభుత్వం ఉపాధ్యాయుల కోర్కెలను సానుభూతితో పరిశీలించి, ప్రయివేటు ఎయిడెడ్ పాఠశాలలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేకూరేటట్టు చూడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్త పరిచారు.

లండన్ మే 16

సింగపూర్ మలయాలను ఒకేప్రతిపత్తిగల మలేసియాగా రూపొందించాలన్న ప్రయత్నంలో సింగపూర్ ప్రధాని లీకువాన్ యీ నిన్నటిరోజు ఉన్నత స్థాయిలో నిర్వికారు చర్చలు ప్రారంభించారు

బందరు తాలూకా కాంగ్రెసు అధ్యక్ష పదవి

శ్రీ నిరంజనరావు ఎన్నిక

మచిలీపట్నం, మే 16

నిన్న సాయంకాలము యిక్కడ జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన తాలూకా కాంగ్రెస్ ఎన్నికలలో గూడూరు వంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావుగారు బందరు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నికయినట్లు. ఎన్నికల అధికారి శ్రీ పి. వి. నారాయణరాజుగారు ప్రకటించారు.

యిటీవల జరిగిన సాధారణ ఎన్నికలకు ముందు, శ్రీ యేళ్ళ బలరామమూర్తి ఈ పదవికి రాజీనామాయిచ్చిన సంగతి పాఠకులకు విదితమే (స్వ. వి.)

పోర్చుగీసు నిర్బంధితుల తరలింపు

4,605 మందిని కరాచీకి పంపినట్లు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 16

ఈనెల 15వ తేదీ ఉదయంవరకు గోవాలో 4 605 మంది పోర్చుగీసు నిర్బంధితులను విమానాలద్వారా కరాచీకి పంపినట్లు విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు లోక్ సభలో తెలియచేశారు

వారిని పోర్చుగల్ తీరమకు వెళ్ళేందుకై పోర్చుగీసు నౌకలు కరాచీలో సిద్ధంగా ఉండేటట్లు ఆయన పేర్కొన్నారు

నిర్బంధితులను విమానాలలో పంపడం ఈనెల 2వ తేదీనుంచి ప్రారంభమైంది బహుశా ఒక పక్షం రోజులలో వారందరినీ పంపడం పూర్తికావచ్చునని భావిస్తున్నారు. నిర్బంధితులు ప్రయాణంకొరకు పోర్చుగల్ ప్రభుత్వంఈవిమానాలను సమకూర్చింది

అనుబంధ ప్రశ్నలకుజవాబుచెబుతూ పోర్చుగీసు నిర్బంధితుల మార్పిడికి, పోర్చుగల్ వలస ప్రాంతాలలోని భారతీయుల విడుదలకు సంబంధంలేదని శ్రీ దినేష్ సింగ్ వివరించారు

భారతీయ నిర్బంధితుల విడుదలతో నిమిత్తంలేకుండా పోర్చుగీసు నిర్బంధితులను పంపివేయడం జరుగుతున్నదా అని శ్రీ హెచ్ వి కామత్ ప్రశ్నించారు

ఈ రెండింటికి సంబంధంలేదని చెప్పిన తర్వాత శ్రీ కామత్ "సిగ్గుచేటు" యిది మిక్కిలి సిగ్గుచేటైన విషయమని వ్యాఖ్యానించారు

శ్రీ హెచ్ వి కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పోర్చుగీసు వలసలలోని భారతీయుల మార్పిడికి పోర్చుగల్ ప్రభుత్వం తగినంత వ్యవధి కలిగిస్తున్నదని ఉపమంత్రి పేర్కొన్నారు

గోవాలో నిర్బంధించబడిన పోర్చుగీసు పైకులపై భారత ప్రభుత్వం సుమారు ముప్పైలక్షల రూపాయలను ఖర్చు చేసినట్లు శ్రీ దినేష్‌సింగ్ శ్రీ రామేశ్వర్ ఠాంఠాయాకు యిచ్చిన సమాధానంలో తెలియ చేశారు.

(పి టి ఐ)

నైలుజలాలను గూర్చి సంప్రదింపులు

ఖార్టూమ్ మే 18

నైలుజలాలను ఉమ్మడిగా వినియోగపరచుకునేందుకుగాను సూడాన్ వెక్యా అరబ్ రిపబ్లిక్‌లు తూర్పు ఆఫ్రికా స్టేట్లతో చర్చలు యీ సంవత్సరం జూలైలో కొనసాగింపనున్నది

యీ విషయానికి సూడాన్ యు ఎ ఆర్ సంయుక్త సాంకేతిక సంఘం కైరోలో 6 వారాల పాటు సమావేశం పూర్తిచేసి యీ నిర్ణయం చేసింది

(ఎ పి ఎన్ ఎస్)

Printed by K R Pattabhiram B.A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M E.E. Editor: Gora Sastri.

బెంగాల్ విద్యుత్ కేంద్రానికి అమెరికన్ కంపెనీ నుంచి నాలుగు బాయిలర్లు సరఫరా

న్యూయార్కు, మే 18

పశ్చిమ బెంగాల్ లో బందేల్ వద్ద నిర్మించబడుతున్న విద్యుత్ కేంద్రానికి ఒక అమెరికన్ కంపెనీ నాలుగు పెద్ద బాయిలర్లు సప్లయి చేస్తున్నది కలకత్తాకు విద్యుచ్ఛక్తిని అందజేసే కేంద్రాలలో బందేల్ ఒకటి.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి ఈ నాల్గు బాయిలర్ల కోసం వచ్చిన ఆర్డరును గురించి చెబుతూ బాబ్ కాక్ అండ్ విల్ కాక్స్ (యు ఎస్ ఏ) అనే ఈ అమెరికన్ సంస్థ తనకు ఇండియా ప్రభుత్వంతో ఇది రెండవ కాంట్రాక్టు అని చెప్పడించింది ఈ సంస్థ ఇదివరలో దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్) లో విద్యుత్ కేంద్రానికి రెండు బాయిలర్లు సప్లయి చేసింది ఈ రెండు కాంట్రాక్టులూ ఇండియా ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ఆధారాలను పెంపొందించుకొనటంలో అమెరికా ప్రభుత్వం చేసే సహాయ కార్యక్రమంలో భాగమే

బందేల్ వద్ద నిర్మాణమయ్యే ఈ కేంద్రానికి అమెరికా అంతరాతీయ అభివృద్ధి సహాయ సంస్థ 380 లక్షల డాలర్లు సహాయం ఇవ్వటానికి జరిగిన ఒప్పందంలో ఈ కాంట్రాక్టు ఒక భాగం బందేల్ కేంద్రం 3 00 000 కిలోవాట్ల శక్తి గలది ఇది 1964 లో పని ప్రారంభించవలసి ఉన్నది ఈ బాబ్ కాక్ - విల్ కాక్స్ బాయిలర్ ఒక్కొక్కటి చదరపు అంగుళానికి 1500 పౌనుల పీడన శక్తిగలది ఇవి రి-హీట్ టైప్ బాయిలర్లు. గంటకు 6 25 000 పౌనుల ఆవిరిని జనింపచేయగలవు

దుర్గాపూర్ లో నిర్మాణమవుతున్న 125 మెగావాట్ల పవర్ స్టేషన్‌కి అమెరికా అంతరాతీయ అభివృద్ధి సహాయ సంస్థ ఇచ్చిన 28కోట్ల డాలర్ల ఋణంలో భాగంగా ఆ రెండు బాయిలర్లు పనిచేస్తున్నవి. ఈ దుర్గాపూరు కేంద్రం దుర్గాపూర్ కి, పరిసర ఉక్కు ఫ్యాక్టరీలకి రసాయనిక యంత్రాలకి, తదితర పరిశ్రమలకి విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తుంది

దుర్గాపూర్ లో ఈ రెండు బాయిలర్లను బిగించే పని కూడా బాబ్ కాక్ విల్ కాక్స్ సంస్థ చేస్తుంది మొదటి సారిగా ఈ కంపెనీ తన నిర్మాణ సామగ్రిని ఇంతదూరం తీసుకొస్తున్నది ఈ సంవత్సరం మొదట్లో ఈ కంపెనీ కేస్లు డెరిక్ యంత్రాలు ట్రాక్టర్లు క్రేయిలర్లు హాయిస్టింగ్ యంత్రాలు జూర్యా రేటన్ ఒవైయో) నుంచి 10 500 మైళ్ళ దూరాన ఉన్న దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్ కి) తీసుకొచ్చింది

ఈ బాయిలర్ల బిగింపు పని ప్రారంభమైంది 1963 వాటికి పూర్తి కావలసి ఉన్నది ఈ బాయిలర్ ఒక్కొక్కటి చదరపు అంగుళానికి 1200 పౌనుల డిజైన్ ప్రెషర్ (పీడన శక్తి) కలిగి ఉంటుంది. దీని ఆవిరి ఉత్పాదక శక్తి గంటకి 7 00 000 పౌనులు ఈ రెండు ప్రాజెక్టులకి ఫిలడెల్ఫియాలోని తుల్లియన్ కార్పొరేషన్ వారు కన్సల్టింగ్ ఇంజనీర్లు

బాబ్ కాక్ అండ్ విల్ కాక్స్ కంపెనీ దాని అనుబంధ శాఖలు యంత్ర పరికరాలను తయారు చేసే ప్రధాన సంస్థ. ఆవిరిని జనింప చేసే యంత్రాలు గొట్టాల పరికరాలు రిఫ్రాక్టరీలు న్యూక్లియర్ పిసములు వాటిభాగాలు బొగ్గుమసి తీసివేసే సాధనాలు మీటర్లు కంట్రోలు సాధనాలు వగైరా అన్నిటి తయారుచేస్తారు.

మోటారుకార్ల యజమానులకు ఒక శుభవార్త

ఉచితంగా కార్ల తనిఖీ సర్వీస్ పొందుటకు మీ కారును ఇప్పుడు నమోదు చేసుకోవచ్చు

దిగువపేర్కొన్న బర్మా-షెల్ ఫిల్లింగ్ స్టేషన్లలో ప్రత్యేక నదుపాయాలు ఏర్పాటు చేయబడినవి

1. అమర్ పెట్రోల్ సప్లైస్ ... సర్దార్ పటేల్ రోడ్ సికింద్రాబాద్
2. రాష్ట్రపతిరోడ్ సర్వీస్ స్టేషన్ ... సికింద్రాబాద్
3. మొహిసిన్ అలీ ముల్లాఫిదా అలీ ... పంజగుట్ట హైదరాబాద్
4. ముల్లా అబ్దుల్ ఖాదర్ ముల్లా ఫిదా అలీ ... ఖైరతాబాద్ హైదరాబాద్
5. దక్కన్ సర్వీస్ స్టేషన్ ... పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్
6. నాంపల్లి పెట్రోల్ అండ్ ఆటో సర్వీస్ స్టేషన్ ... నాంపల్లి హైదరాబాద్
7. సుభాన్ పెట్రోల్ సర్వీస్ ... నిజాంషాహిరోడ్ హైదరాబాద్
8. హిమాయత్‌నగర్ సర్వీస్ స్టేషన్ ... హిమాయత్‌నగర్ హైదరాబాద్

సురక్షితులైన మెకానిక్కులచే ప్రత్యేక పరికరాలతో కంప్లెషన్ ఇగ్నిషన్ కార్బురేటరీ బ్రేక్ ఫెడల్స్ మొదలైన వాటిని ఉచితంగా తనిఖీ చేయబడును

విజ్ఞులైన మోటారిస్టులు తమ కార్లవిషయంలో శ్రద్ధగా ఉంటారు విజ్ఞులైన మోటారిస్టులు బర్మా-షెల్ నే ఎన్నుకుంటారు

భూసంస్కరణలపట్ల ప్రపంచ దేశాల శ్రద్ధ

గత అయిదేళ్ళలో విశేషమైన అభివృద్ధి ఏర్పడినట్లు సమితి నివేదికలో వివరణ

ఐక్యరాజ్యసమితి మే 16

గత అయిదేళ్ళ కాలంలో ప్రపంచంలోని అన్నిప్రాంతాలలో భూసంస్కరణల నిమిత్తం గణనీయమైన కృషి జరిగిందనీ, అయితే యీ సంస్కరణలు తరచుగా ఒక నిర్ణీత కార్యక్రమం లేకుండా ప్రారంభ మౌతూన్నాయని సమితి ప్రచురించిన సుదీర్ఘమైన నివేదికలో నిన్నవెల్లడైంది.

సమితి సచివాలయాలు, ఆహార వ్యవసాయసంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థలు నిర్వహించిన పరిశీలనలో ప్రపంచమంతటా భూసంస్కరణ రంగంలో సాధించిన అభివృద్ధినిగురించి 281 పేజీల నివేదికను తయారుచేశారు. ఈ నివేదిక ముసాయిదాను భారతదేశానికి చెందిన ప్రొఫెసర్ డి.జి. కార్వే రచించారు సమితి తులాంటి నివేదికను ప్రచురించడం యిది మూడవసారి. మొదటి రెండు నివేదికలు 1954,1956 సంవత్సరాలలో విడుదలైనవి.

వ్యవసాయాభివృద్ధిలో భూసంస్కరణల ప్రాముఖ్యతను వెనుకటికన్నా యీ అయిదేళ్ళకాలంలో ఎక్కువగా గుర్తించడం జరిగినదని నివేదికలో పేర్కొనబడింది. వివిధ ప్రాంతాలలోని దేశాలు తమ అభివృద్ధి కృషిలో భూసంస్కరణలకు ప్రాధాన్యం చూపెట్టినట్లు, యీ రంగంలో ప్రతి ప్రాంతం గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు అందులో తెలియచేశారు

ఈ సంస్కరణలలో అధికభాగం వాటి పూర్తి ప్రయోజనాలను గురించి ముందుగా ఒక అంచనా వేయకుండా ప్రవేశపెడుతున్నారని పేర్కొని, ఈ సంస్కరణల అమలుద్వారా కలిగే ఫలితాలను, ఆదేశం ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో అవి తెచ్చే పరిణామాలను అంచనా వేసేందుకు జాతీయ, లేదా ప్రాంతీయ సంస్థలు ఏర్పాటుకావాలని సూచించడం జరిగింది.

(రాయిటర్)

లాగోస్, మే 16

నైజీరియాలో 1962వ సంవత్సరం మార్చిలో అయిన మడ్డి నూనె ఉత్పత్తి 2,066 865 బారెల్సు 1962 మార్చి 31 వాటికి అయిన మొత్తం ఉత్పత్తి 84 927, 587 బారెల్సు తూర్పు నైజీరియాలోని బోము నూనె పోలం యితర అన్న స్థానాలకన్న జాస్తిగా నైలం ఉత్పత్తి కారణం అయింది. (వి.వి.ఎన్.ఎస్.)

ఎగుమతుల అభివృద్ధి బోర్డుకు విస్తృతాధికారాలు

న్యూఢిల్లీ, మే 16

అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధి ఎగుమతి విస్తరణపై సలహాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సలహా సంఘం తగినంత ఉన్నత స్థాయిపై జాతీయ ఆర్థిక విధానంపై దాని ప్రభావం ప్రసరించేదిలా ఉంటుందని అంతర్జాతీయ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మనుభాయ్ షా నేడు లోక్ సభలో తెలియ జేశారు.

ఈ సంఘ సిఫారసులను అమలు జరపటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోనున్నదో తెలపవలసినదిగా శ్రీ హేం బారువా అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ఈ విషయం శ్రద్ధగా పరిశీలించబడుతుందని శ్రీషా అన్నారు. బిటన్ విదేశవాణిజ్య సంఘ విధానాలను పెక్కింటిని భారత ప్రభుత్వం అనుసరిస్తున్నదనీ బోర్డు సిఫారసులను ప్రభుత్వం ఆమోదించి అధికారులు వాటిని అమలు జరపటానికి తగు చర్యలు తీసుకొంటుందనీ మంత్రి తెలిపారు, ఈ బోర్డులో నియమించ బడిన 15 మంది సభ్యులలో ఆరుగురి పేర్లు ఇంత వరకు నిర్ణయింపబడ్డాయి.

వాణిజ్య రంగంలో అనేక సలహా సంఘాలు ఉన్న తరువాత ఈ బోర్డును ఏర్పాటు చేయవలసిన అవసరం మేమిటని శ్రీ వి.సి. శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ఇంతవరకూ నెలకొల్పబడిన సంఘాలు సరిగా పోయేట్టుగా లేవని మంత్రి తెలిపారు.

(పి. టి. ఐ.)

మహోజ్వల చలన చిత్రశాల
మహత్తర సంగీతభరిత కుటుంబగాథ

GEMINI'S GHARANA
A Great Family Drama

రాజేంద్రకుమార్, అశోకవేశ్, ఆగా.
దర్శకత్వం ఎస్. ఎస్. వాసన్
సంగీతం రవి
(స్త్రీలకు ప్రత్యేక సౌకర్యం)
(ఒకే థియేటరులో 11వ వారం)
ప్రతిరోజు : 3-00,6-15,9-30
జమరుద్-హైదరాబాదు
(ఎయిర్-కంతిపర్డ్)
పాడియా-వరంగల్, మ్యాజిక్-గుల్బర్గా, శారద-నాందేడ్, రీగల్-జాహీర్, న్యూథియేటర్-(ఆదిలాబాద్)
విజయ-(హనుమకొండ)లలో కూడా ప్రదర్శింపబడుతున్నది.

శ్రీ నిజలింగప్పకు మైసూరు ముఖ్యమంత్రిత్వం

శాస్త్రి నాయకత్వంలో మార్పుకు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం సమ్మతి

న్యూఢిల్లీ, మే 16

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ యస్ నిజలింగప్ప జూన్ నెల మొదటివారంలో శ్రీ యస్ ఆర్ కంఠినుంచి ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించ వచ్చునని తెలుస్తున్నది.

శ్రీనిజలింగప్ప శాస్త్రి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి నాయకత్వానికి పోటీ చేయడానికి కాంగ్రెస్ హైకమాండ్ అనుమతించినట్లు ఆత్యున్నత విశ్వసనీయవర్గాల ద్వారా నేడు తెలియవచ్చింది.

శ్రీ నిజలింగప్ప కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో సహా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గ సభ్యులతో చర్చలుజరిపి ప్రధాని నెహ్రూ నేడు కాశ్మీర్ కు ప్రయాణమై వెళ్ళేలోగా ఆయనను కలిసికొని సంప్రతించారు మైసూర్ కాంగ్రెస్ నాయకుడు ప్రధానితో జరిపిన చర్చల ఫలితంగా అధిష్ఠాన వర్గం పై విధంగా నిర్ణయించడం జరిగింది.

శాస్త్రి లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టి సమ్మతించిన పక్షంలో శ్రీ నిజలింగప్ప ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించడానికి తనకు ఏ విధమైన అభ్యంతరం లేదని శ్రీ శాస్త్రి స్పష్టపరచినట్లు తెలుస్తున్నది

శ్రీ యస్. ఆర్ కంఠిస్థానే నాయకుని ఎన్నిక నిమిత్తం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి సమావేశాన్ని 15 రోజుల వ్యవధితో ఏర్పాటు చేయాలని ప్రధాని సూచించినట్లు భావిస్తున్నారు.

శ్రీ నిజలింగప్ప ఏర్పాటుచేసే మంత్రి వర్గంలో ప్రస్తుతం శ్రీ కంఠి మంత్రివర్గ సభ్యులకు స్థానం ఉండవచ్చునని అంటున్నారు

కాంగ్రెస్ పార్టికి సంబంధించినంత వరకు వర్గతత్వాన్ని అంతఃకలహాలను నిర్మూలించడమే తన ప్రధాన లక్ష్యమని శ్రీ నిజలింగప్ప యు యస్. ఐ. విలేకరితో చెప్పారు. మైసూరు రాష్ట్రంలో సత్వరంగా ఆర్థిక, సాంఘిక, పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయడం తన రక్షణ కర్తవ్యంగా పేర్కొన్నారు ఆయన

శ్రీ నిజలింగప్పనేడు సాయంత్రం బయలుదేరి బెల్లాం వెడుతున్నారు. ఆయన అక్కడి నుంచి బెంగుళూరు చేరుకుంటారు

తన రాజీనామా విషయమై శ్రీ కంఠి వెలిబుచ్చిన కోర్కెను కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు పరిశీలించి, నిర్ణయాన్ని నేడో రేపో తెలియ చేస్తుందని ఎ ఐ సి. సి. వర్గాల ద్వారా తెలుస్తున్నది. (యు. యస్. ఐ)

ప్రేక్షకులతో కిక్కిరిసిపోతున్న 4వ సంయుక్తవారం!
చలన చిత్రచరిత్రలోనే ఒక అపూర్వ పౌరాణిక చిత్రం!

డా॥ ఎన్ టి రామారావు ఎస్ వి రంగారావు నాగయ్య, రాజనాల బాలకృష్ణ, పద్మనాభం, దేవిక కన్నాంబ రాజశ్రీ, మీనాకుమారి
సాగర్ హైదరాబాదు ఒకేసారి మినర్వా సికింద్రాబాదు
ప్రతిరోజు 2-30, 6-00, 9-30 నేడు 6-00 9-30
లక్ష్మీ-వరంగల్ సుందర్-ఖమ్మం మెట్ తదుపరి మార్పు మోహన్-నిజామాబాద్